RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 45 పేజీలు: 08 బుధవారం 30 జులై 2025

# మెట్రో పనులకు గ్రీన్ సిగ్నల్



ప్రజా గొంతుక డెస్క్ పాతబస్తీలో మెట్రో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యం చేసిన సహించబోమని హుకుం జారీ చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటేడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని నిర్దేశించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.






# బీసీ శంఖారావం..

ప్రజా గొంతుక డెస్క్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం బీఆర్ఎస్ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నది. తెలంగాణ రాజకీయ రణక్షేత్రంలో కేంద్ర బిందువు, బీఆర్ఎస్ సెంటిమెంట్‌గా భావించే కరీంనగర్ నుంచే బీసీ ఉద్యమ శంఖారావం పూరించనున్నది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు నేతృత్వంలో హైదరాబాద్‌లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నివాసంలో పార్టీకి చెందిన కీలక బీసీ నేతలతో ఇటీవల భేటీ జరిగింది. ఆగస్టు 8న కరీంనగర్‌లో బీసీల శంఖారావం మహాసభ, ఆ తర్వాత ఉమ్మడి జిల్లాల వారీగా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించారు

# కలిసి పనిచేద్దాం

ప్రజా గొంతుక డెస్క్ పరస్పరం లాభదాయకత ప్రాతిపదికగా కలిసి పనిచేద్దామని సింగపూర్ అధ్యక్షుడు సింగపూర్ అధ్యక్షుడు ధర్మణ్ షణ్ముగ రత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.సింగపూర్ పర్యటనలో భాగంగా సింగపూర్ అధ్యక్షుడితో పాటు సింగపూర్ అధ్యక్షుడితో భేటీమాజీ ప్రధాని ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్తో వేర్వేరుగా భేటీ అయ్యారు.






# ఖర్గేకు జేపీ నడ్డా క్షమాపణలు

ప్రజా గొంతుక డెస్క్ ఆపరేషన్ సిందూర్ పై రాజసభ్యలోనూ వాడీవేడి చర్చ జరిగింది. ఈ క్రమంలో రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే పై సభాపక్ష నేత జేపీ నడ్డా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం తీవ్ర వాగ్వాదానికి కారణమైంది.దీంతో అధికార, విపక్ష సభ్యుల చప్పుళ్లతో సభ కొద్దిసేపు దద్దరిల్లింది. చివరకు తన వ్యాఖ్యలను నడ్డా వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పడంతో సభ సద్దుమణిగింది.

# కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్..

ప్రజా గొంతుక డెస్క్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. సీఎం రమేష్ ఇంటికి వెళ్లిన విషయంపై కేటీఆర్ ఎందుకు క్లారిటీ ఇవ్వట్లేదు..? సీఎం రమేష్ ఇంటికి వెళ్ళలేదు, బిజేపితో కుమ్మక్కు కాలేదు అని ఎందుకు క్లారిటీ ఇవ్వడం లేదు.. అసెంబ్లీ ఎన్నికల్లో మీ పార్టీకి, మా పార్టీకి ఒక శాతం ఓట్ల తేడా మాత్రమే అని కేటీఆర్ అన్నారు.. మరి లోక్ సభ ఎన్నికల్లో మీరు మీ పార్టీ బీజేపికి ఓట్లు వేయించింది నిజమా..?కాదా..? ఈ ప్రశ్నలకు కేటీఆర్ గుండెపై చేయి వేసుకుని సమాధానం చెప్పాలి.. కేటీఆర్ అబద్ధాలు మాట్లాడుతారనేది ఎంపీ రమేష్ మాటల్లో చూశాం.. ఎన్ని అబద్ధాలు చెప్పినా.. కొద్దీ రోజుల్లో నిజం తెలుస్తుందని మంత్రి సీతక్క వెల్లడించారు.



# డెబిట్ కార్డ్ సైజ్‌లో స్మార్ట్ రైస్ కార్డులు..




ప్రజా గొంతుక డెస్క్ కేంద్రం 60 శాతం రైస్ కార్డులకు సహాయం అందిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రైస్ కార్డుల్లో మార్పులు చేర్పులు కోసం 16 లక్షలకు పైగా అప్లికేషన్లు వచ్చాయని.. కొత్త 9 లక్షల మందికి పైగా కొత్త కార్డులు వచ్చాయన్నారు. కోటి 45 లక్షల 97 వేల..కు పైగా కార్డులు ప్రస్తుతం కొత్త కార్డులతో కలిపి ఉన్నాయని స్పష్టం చేశారు. 4 కోట్లకు పైగా సభ్యులకు కార్డుల సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. ఎక్కడా నాయకుల ఫొటోస్ లేకుండా కార్డులను డిజైన్ చేశామని తెలిపారు. కుటుంబ సభ్యుల యజమాని ఫోటో మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. డెబిట్ కార్డ్ సైజ్ లో స్మార్ట్ రైస్ కార్డు ఇస్తున్నామని చెప్పారు. క్యూ ఆర్ కోడ్ సహాయం తో అనుసంధానం అయ్యి ఉంటుందన్నారు. ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామని వెల్లడించారు. ఆగస్ట్ 25 నుంచి 31 వరకు రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం 30 జులై 2025

## జీవో నెం.49 రద్దుకై ప్రాణ త్యాగాలకు కూడా సిద్ధం :-

# సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్‌బాబు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ మంగళవారం సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తుడుం దెబ్బ రాష్ట్ర జిల్లా నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు తుడుందెబ్బ ఆధ్వర్యంలో జీవో నెం.49 రద్దుకై మహాధర్నా కార్యక్రమాన్ని కొమురం భీం భవనం నుండి పురవీధుల గుండా ర్యాలీగా బయలుదేరి ఆసిఫాబాద్ పట్టణంలోని కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కలెక్టరేట్కు ర్యాలీగా అక్కడికి చేరుకున్నారుఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ జీవో నెం. 49 రద్దుకై ప్రాణ త్యాగాలకు కూడా సిద్ధమని తెలిపారు. జీవో నెం. 49 కేవలం ఆదివాసుల సమస్య కాదని గిరిజనేతరులు కూడా ఈ జీవో వలన తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. కొమురం భీమ్ టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ పేరిట ఫారెస్ట్ అధికారులు ప్రతి విషయంలో మితిమీరిన జోక్యం చేసుకుంటారని కనీసం రోడ్లు, బోరింగులు వేసుకునే పరిస్థితి కూడా ఉండదని తెలిపారు.కాంగ్రెస్ ఎమ్మెల్సీ దండే విటల్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ జీవో నెం.49 రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తే రాజీనామా చేస్తామనడం హాస్యాస్పదమని, అదే ముఖ్యమంత్రి వద్ద ఈ జీవో రద్దు చేయని పక్షంలో రాజీనామా చేస్తామని అంటే వెంటనే జీవో రద్దు అయ్యేదని అన్నారు. ఇకనైనా వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి కార్యచరణ తలపెట్టి ఈ జీవో నెం. 49 రద్దు కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని తెలిపారు. కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే ఈ ఉద్యమానికి దూరంగా ఉంటున్నారని మిగతా అఖిలపక్షాలు ఆదివాసి సంఘాలు అందరూ ఈ ఉద్యమంలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు.వచ్చే సోమవారం కాగజ్ నగర్ లోని ఫారెస్ట్ కార్యాలయాన్ని తుడుందెబ్బ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని, దశలవారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కోట్నాక విజయ్, జిల్లా అధ్యక్షులు కోవా విజయ్, కొమురం భీం జిల్లా భాజపా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, ఆదివాసి సంఘాల నాయకులు బాబురావు, ప్రభాకర్, సోయం చిన్నయ్య, మాజీ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వర్ రావు, మాజీ ఎంపిపి అరిగేలా మల్లికార్జున్, భాజపా మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు విరాళం.

అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూలై 29 :మెదక్ జిల్లా.శివంపేట మండలం,ఉసిరిక పల్లి గ్రామ అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టకి , గ్రామ పెద్దలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు గారి ఆధ్వర్యంలో శివంపేట మండల తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా 25,000 వేల రూపాయలు, గ్రామ అంబేద్కర్, సంఘానికి,ఇవ్వడం జరిగింది. కావున గ్రామ అంబేద్కర్ సంఘం తరుపున పబ్బ మహేష్ గారికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మండల అధ్యక్షులు నిరుడి కృష్ణా, గ్రామ అధ్యక్షులు పోతారాజు నరేందర్, వేణుకుమార్, బాలేష్, కుందేనపల్లి కృష్ణా, సాదుల భాస్కర్, పాల్గొన్నారు.

## 21వ మహా పాదయాత్రకు భక్తిశ్రద్ధలతో శుభారంభం,



శ్రీ సీసాల రాజు ఆధ్యాత్మిక నేతృత్వంలో,ఎండీఅర్ ఫౌండేషన్ తరఫున మాదిరి ప్రిథ్వీరాజ్ సత్కారం. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ పటాన్చెరు జూలై 29, పటాన్ చెరు మహంకాళి ఆలయం నుంచి తిరుమల శ్రీవారి దర్శనార్థం బయలుదేరిన 21వ మహా పాదయాత్ర మంగళవారం ఉదయం భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైంది. గత 20 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక దీక్షతో ఈ పాదయాత్రను పర్యవేక్షిస్తున్న శ్రీ సీసాల రాజు , ఈసారి కూడా భక్తబృందానికి మార్గదర్శకుడిగా పయనమవుతున్నారు.ఈ యాత్ర కేవలం నడకయాత్ర కాదు %-% ఇది భక్తి, నిబద్ధత, ఆత్మాన్వేషణకు ప్రతీకగా నిలుస్తోంది.ఈ పవిత్ర సందర్భంలో, ఎండీఅర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు మరియు కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ స్వయంగా హాజరై, శ్రీ సీసాల రాజు ని మరియు భక్తబృందాన్ని శాలువాలతో సత్కరించారు. మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ యాత్ర నిర్విఘ్నంగా భక్తిశ్రద్ధలతో సాగాలని శ్రీవారిని ప్రార్థించారు.అనంతరం భక్తుల బృందం "హరిజపంతో" తిరుమల వైపు కాలినడకన పయనమైంది. ఈ యాత్రలో కిష్టారెడ్డిపేట గ్రామానికి చెందిన భక్తుడు మాణిక్యం కూడా పాల్గొన్నారు. ఆయనను ప్రిథ్వీరాజ్ ప్రత్యేకంగా సత్కరించారు.ఈ 21వ మహా పాదయాత్ర ధర్మమార్గంలో, భక్తిసంభరాల మధ్య, స్వామివారి కృపతో విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షిస్తున్నాం.



## మృతుని కుటుంబానికి అయిత గోని వెంకటయ్య 5000 రూపాయలు ఆర్థిక సహాయం....

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన మర్ల యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మర్రిగూడ మండల లెంకలపల్లి గ్రామానికి చెందిన అయిత గోని వెంకటయ్య తన సొంతనిధుల నుండి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లెంకలపల్లి కాంగ్రెస్ మాజీ ఉపసర్పంచ్ నందికొండ లింగారెడ్డి, మేతరి శంకర్, మాన్ పా టీ యాదయ్య ( లారెన్స్), గుండ్ల రాములు, గుండ్ల పర్వతాలు ,గుండ్ల శంకర్ చాపల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిషోర్ రామచంద్రపురం జులై 29,ఈరోజు నాగుల పంచమి పురస్కరించుకొని రామచంద్రపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రపురం లో ఉన్న నాగులమ్మ దేవాలయాన్ని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించిన రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్ దంపతులు మాట్లాడుతూ ఈరోజు నాగుల పంచమి సందర్భంగా అందరూ పుట్టలో పాలు పోసి , నాగులకు రాజు దేవుడైనటువంటి వాసుకిని తలుసుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, స్వామి యొక్క ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ దేవున్ని కోరుకున్నానని చెప్పారు,

## ఖబర్దార్ అగ్రకుల నాయకుల్లారా బీసీ విద్యార్థి సంఘం హెచ్చరిక





మహమ్మదాబాద్ జులై 29 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా మహమ్మాదాబాద్ మండల కేంద్రం లో మీడియా సమావేశంపండుగ సాయన్న అడ్డలో నడిగడ్డ ఆటలు సాగవుబీసీ లు చప్పట్లు కొడితే అగ్రకుల నాయకుల గుండె ఆగుద్దిబండారి శాంతి కుమార్ పై ఆరోపణలు కరెక్ట్ కాదుబీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్ మాట్లాడుతూ మొన్న బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షులు రామ చందర్ రావు పర్యటన లో భాగంగా జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సు లో డీకే అరుణ అనుచరులు బీసీ నాయకుడి పై చేసిన ఆరోపణలకు సవాల్ విసిరారు ఎన్నికలు ఉంటే బీసీ ముఖ్యమంత్రి అంటారు పదవులు రాగానే అదే బీజేపీ లో బీసీ నేతలపై ఆరోపణలు చెయ్యడం కరెక్ట్ కాదు బీసీ లు గట్టిగా చప్పట్లు కొడితే గుండె ఆగుద్ది అగ్రకుల నేతల్లారా ఖబర్దదార్ ఖబర్దార్.. ఎన్నికల్లో గెలుపు ఓటములు ఒక వ్యక్తి నుండి కాదు ప్రజలు నరేంద్ర మోడీ ని చూసి ఓట్లు వేశారు.. మిమ్మల్ని చూసి కాదు.. ఇంత కుల అహంకారం ఉంటే రానున్న ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెబుతాం జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వెంకటేష్. కాశి. రాజు.శ్రీను. హన్మంతు. పవన్. ఆంజనేయులు. అనిల్. నాగయ్య. చంద్రశేఖర్. పాల్గొన్నారు





## తిరుమలకు పటాన్చెరు నుండి పాదయాత్ర,

ఇప్పటివరకు 20 సార్లు పాదయాత్ర చేసిన సీసాల రాజు, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిషోర్ పటాన్చెరువు జూలై 29,శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తబృందం ఆధ్వర్యంలో జరిగిన 21వ మహా పాదయాత్రలో భాగంగా తిరుమల యాత్రకు బయలుదేరిన భక్తులందరికీ హార్దిక శుభాకాంక్షలు,ఈ పవిత్ర యాత్రలో ప్రతి ఒక్కరి అడుగడుగునా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం ఉండాలని, ఎటువంటి ఆటంకం లేకుండా ఈ పాదయాత్ర విజయవంతంగా పూర్తి కావాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.ఇది కేవలం శారీరక ప్రయాణం మాత్రమే కాకుండా, ఆధ్యాత్మికంగా మనల్ని లోనికి తీసుకెళ్లే పవిత్ర దారిగా భావిస్తున్నాను.ఈ యాత్రలో నాకు భాగస్వామ్యం కల్పించిన పూజ్యులైన పెద్దలకు, యాత్రను ఆరంభించి శ్రద్ధతో ముందుకు నడిపిస్తున్న భక్తసమూహానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.ఈ యాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వామివారి కటాక్షం కలగాలని, వారి కుటుంబాలపై భగవంతుని కృప ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపిన ఐలాపూర్ మాణిక్ యాదవ్ .



## ముడుపులతో మూలమలుపుల రోడ్డు నిర్మాణం..

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, నాంపల్లి): నాంపల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చొరవతో కేంద్రం నుండి 4 సైడ్ల కిలోమీటర్ పొడవునా నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించారు. ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకోకుండానే సంబంధిత కాంట్రాక్టర్ తో కొంతమంది కుమ్మక్కై ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులతో పాటు ప్రైవేటు వ్యక్తులతో కలిసి రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేకుండా సిమెంట్ తక్కువ డేస్ట్ ఎక్కువ నాసిరకంతో పనులు జరుగుతున్న కనీసం పట్టించుకునే నాధుడు లేకుండా పోయారు. సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించుకుంటూ, నాసిరకం రోడ్డు వేస్తున్న కనీసం పర్యవేక్షణ కూడా జిల్లా అధికారులు చూసే పరిస్థితి లేకుండా పోయింది. స్థానికులు కొంతమంది సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన తూతూ మంత్రంగానే పర్యవేక్షణ తప్ప ఆ రోడ్డు నాణ్యతను మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ విధంగా రోడ్డు వేస్తే కనీసం కొద్ది రోజులు ఉండే పరిస్థితి కూడా లేదు .నాలుగు నెలల క్రితం వేసిన కొలతలు ప్రస్తుతం ఉన్న కొలతలకు తారుమారుగా మారి పలుకుబడి ఉన్న వారి భూముల వద్ద ఒక మాదిరిగా పేద ప్రజల భూముల వద్ద మరో మాదిరిగా అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని ప్రజలు రైతులు ఆరోపిస్తున్నారు.

బుధవారం 30 జులై 2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నాగ పంచమి విశిష్టత ప్రాముఖ్యత,

## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం జూలై 29,



శ్రావణమాసం శుద్ధ పంచమి రోజును (నాగ పంచమి) అంటారు. బ్రహ్మదేవుడు , ఆదిశేషువును అనుగ్రహించిన రోజు అన్నమాట. "నాగులచవితి" మాదిరిగానే "నాగ పంచమి" నాడు నాగ దేవతను పూజించి , పుట్టలో పాలు పోస్తారు. నాగ పంచమి రోజున నాగ దేవతను పూజించిన వారికి , సంవత్సరం పొడుగునా ఏ సమస్యలూ లేకుండా , అన్నీ సవ్యంగా నెరవేరుతాయి. అంతా అనుకూలంగా ఉంటుంది.చలి చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు , రాయి – రప్ప , చెట్టు – చేమ , వాగు – వరద , నీరు – నిప్పు , అన్నిటా అందరిలోనూ దైవత్వాన్ని దర్శించే విశిష్టమైన సంస్కృతి హిందువులది . హిందువుల దృష్టిలో పాము కుడా పరమాత్మ స్వరూపమే . వేయి పడగల ఆదిశేషుడు విష్ణుమూర్తి కి పాన్పు. వాసుకి పమేస్వరుడి కంఠాభరణం. వినాయకుడు నాగ యజ్ఞోప వీతుడునాగ జాతి జననం :కశ్యప ప్రజాపతికి , కద్రువ దంపతులకు అనంతుడు , తక్షకుడు , వాసుకి , ననినాగుడు , శంఖుడు , కర్కోటకుడు , ఉగ్రకుడు పిందారకుడు , హహుషుడు , ఐరావతుడు మొదలగు వారు జన్మించి కనబడిన వారినల్లా కాటు వేస్తూ భయభ్రాంతులను చేయసాగారు.దాంతో సకల దేవతలు బ్రహ్మను వేడుకోగా ఆయన కోపించి తల్లి శాపానికి గురై వారంతా నశిస్తారని శపించాడు. అప్పుడు వాసుకి మొదలైన నాగులంతా విధాత ముందు వినమ్రులై " మమ్మల్ని మీరే సృస్తించి మాకీ విధంగా శాపమివ్వడం న్యాయమా " అని వేడుకున్నారు ."విషయుక్తం గా పుట్టినంత మాత్రాన అందర్నీ కాటువేసి ప్రాణికోటిని నశింప జేయడం తప్పు కదా ' నిష్కారణం గా ఏ ప్రాణినీ హింసించరాడు. గరుడ మంత్రం చదివే వారిని , ఔషధ మని సమేతులను తప్పించుకు తిరగండి. దేవతా విహంగ గణాలకు , జ్ఞాతులైన మీరు మీమీ స్థాన గౌరవాలను నిలిపుకోండి . వాయుభాక్షకులై సాదుజీవులు గా మారండి. మీ నాగులంతా ఆటలా వితల పాతాళ లలో నివాసం చేయండి"లి అని బ్రహ్మ శాసించగా వారంతా ఆయన ఆజ్ఞను శిరసావహించారు.దాంతో దేవతలంతా నాగులను ప్రశంసించారు. భూలోక వాసులంతా ప్రార్ధనలు చేశారు నాగులకు. దివ్య ప్రభావ సంపన్నమయిన నాగజాతికి కృతజ్ఞతాపూర్వకం గా నాగుల జన్మదినమైన నాగపంచమి రోజున వారిని పూజచేయడం మొదలు పెట్టారు.వైదిక కాలం నుండి కార్తీక మాసం ఐదవ రోజు పంచమి ఉత్సవాలు జరుపుకునే సంప్రదాయం దేశమంతా ఉంది. పుట్టలో ఆవుపాలు , వడపప్పు , చలిమిడి , అరటిపండ్లు , కోడి గ్రుడ్లు జారవిడిచి నైవేద్యం గా సమర్పిస్తారు.పార్వతీ దేవికి పరమేశ్వరుడు చెప్పినట్లు గా పురాణాలలో చెప్పడం జరిగినది. ఓ పార్వతీ దేవి. శ్రావణ మాస శుక్ల పంచమినాడు నాగారాధన చేయడం అత్యంత శ్రేష్టమైనది. ఈ నాగ పంచమి నాడు ద్వారానికి ఇరువైపులా సర్ప చిత్రాలను గోమయంతో రాసి పూజ చేయడం ఎంతో శుభప్రదం. చతుర్ధి రోజున ఉపవాస వ్రతాన్ని ఆచరించి పంచమి రోజున బంగారం వెండి , కర్రతోగానీ , లేదా మట్టితోగానీ వారి వారి తాహతుని అనుసరించి ఐదు పడగల పామును చేయించాలి. లేదంటే పసుపు , చందనంతోగానీ ఏడు తలల పాము చిత్ర పటములు గీచి ఆ రూపాలకు జాజి , సంపెంగ , గన్నేరు ఇత్యాది పుష్పాలతో పూజించాలి. పాయసము , పాలు నివేదన చేయాలని పరమేశ్వరుడు వివరించాడని పురాణాలు చెబుతున్నాయి.శ్రావణమాసం , శుక్ల పక్షంలోని పంచమి తిథి నాడు నాగపంచమి పండుగ వస్తుందని శాస్త్ర వచనం. ఇదేవిధంగా లికార్తీక మాసంలో వచ్చే శుక్ల పంచమినాడు జరుపుకునే నాగ పంచమి కూడా ఈ సంప్రదాయానికి చెందినదేనని పండితులు అంటున్నారుఅందుచేత శ్రావణమాసమున వచ్చే (నాగపంచమి) రోజున నాగదేవతను పూజించాలి. నాగచతుర్థి రోజున (నాగపంచమికి ముందురోజు) ఉపవాస వ్రతాన్ని ప్రారంభించాలి.గరుడ పంచమిగా పిలువబడే నాగపంచమి రోజున సూర్యోదయానికి ముందేలేచి శుచిగా స్నానమాచరించి , ఇంటిని శుభ్రం చేసుకోవాలి.ఇంటి గడప , పూజగదిని పసుపు , కుంకుమలు , పుష్పాలతో అలంకరించుకోవాలి. నాగదేవత ప్రతిమకు నేతితోనూ , పాలతోనూ అభిషేకం చేయించి పెరుగును నైవేద్యంగా పెట్టాలి. పూజ అయ్యాక బ్రాహ్మణుడికి తాంబూలం , పానకం, వడపప్పులతో సహా ఈ నాగప్రతిమను దానంగా ఇవ్వాలి. నాగపంచమి రోజంతా ఉపవాసం ఉండి రాత్రి జాగరణ చేయాలి. ఈ విధంగా చేసిన వారికి నాగరాజులు అనుగ్రహిస్తారని పురాణాలు చెబుతున్నాయి. అంతేగాకుండా పాపాల నుంచి విముక్తి లభించడం , సర్ప భయం తొలగిపోవడం వంటివి జరుగుతాయి.నాగ పంచమి వ్రత కథ,పూర్వము ధనవంతురాలైన ఒక గృహిణి వుడేది ప్రతిరోజూ సర్పాలు అనేకం వచ్చి తనను కాటు వేస్తున్నట్లు గా ఆమెకు కలలు వస్తుండేవి , దానితో ఆమె భయకంపితురాలైంది . ఒక రోజున వారి కులగురువు వారి ఇంటికి వచ్చి ఆమె దీన గాధను విన్నారు. విని "అమ్మా " నువ్వు గతజన్మలో పుట్టలో పాలు పోసేవారిని చూసి ఎగతాళి చేశావు , అందువలన నీకు ఈ జన్మలో ఈ జాడ్యము సంక్రమించినది అని చెప్పి నివారణకోసం నాగపంచమి నోము నోయమని , పాముల భయం తొలగి పోతుందని చెప్పెను. ఆమె అట్లాగే నోచి ఆ స్వప్నాల భయం నుండి విముక్తురాలైనది . నాగపంచమి వ్రత కథల్లో ఇది ఒకటిఈ కథ వెనుక ఒక సామాజిక మైన హితవు ఉన్నది .. ఇతరులకు ఎవ్వరికీ ఇబ్బంది కలగని విధంగా ఎవర్కైనా తన కుటుంబ ఆచారాన్ని తానూ పాటిస్తున్నట్లయితే వారిని పరిహసించకూడదు .. ఎవరి విస్వాశము వారిది.మన సంస్కృతిలో పాములు పూజింపబడుతున్నాయి. అలాగే యోగాలో కూడా ఇవి ఎంతో ముఖ్యమైన భూమిక పోషిస్తున్నాయి.. ఒక విధంగా చూస్తే, పాము 'కుండలినికి' సంకేతం. స్వభావం , కదలిక , నిశ్చలత్వం వంటి విషయాల్లో కుండలినికి పాములతో ఉండే పోలిక వల్ల , పామును కుండలినికి సంకేతంగా చూస్తారు. ఇంకో అంశం ఏమిటంటే పాము జీవ పరిణామ క్రమంలో చాలా ముఖ్యమయిన మలుపు. జీవపరిణామ క్రమంలో 'శరీరం పరంగా కోతి ప్రముఖ స్థానంలో ఉంటుంది , అలాగే 'శక్తి' పరంగా పాము విశిష్ట స్థానంలో ఉంటుంది. మరో అంశం ఏమిటంటే పాములు కొన్ని రకాల శక్తులకు ఎంతో స్పందిస్తాయి. ఎక్కడ ధ్యానానికి అనుకూలంగా ఉంటుందో లేక యజ్ఞయాగాదులు నిర్వహింప బడుతుంటాయో అక్కడికి పాములు ఆకర్షింపబడతాయి. అలాగే పాములు గురించి ఇంకా చాలా విషయాలు ఉన్నాయి.స్వభావం , కదలిక , నిశ్చలత్వం వంటి విషయాల్లో కుండలినికి పాములతో ఉండే పోలిక వల్ల , పామును కుండలినికి సంకేతంగా చూస్తారు. అందుకే ఈ సంస్కృతిలో మీరు పాముని చంపడం నిషిద్ధం. భారతదేశంలో ఒక పాముని చంపినా , ఒక పాము మృతదేహాన్ని చూసినా దానికి అంతిమ సంస్కారం చేయడం ఆనవాయితీ. జీవపరంగా మనిషికి పాముకి ఎంతో దగ్గర సంబంధం ఉండటం వల్ల , ఈ సంస్కృతిలో పాము కూడా మనిషిలాగే ఎప్పుడూ సరైన అంతిమ సంస్కారాన్ని పొందుతూ ఉంది. అందువల్ల ఒక పాముని చంపడం అంటే అది హత్యతో సమానమే.నాకు తెలిసినంత వరకూ పాము లేని గుడి అంటూ ఉండదు. ప్రతి గుడిలో ఎక్కడో ఒక చోట ఒక చిన్న పాము విగ్రహమైనా ఉంటుంది. అన్ని ప్రాచీన దేవాలయాల్లో పాములున్నాయి. క్రొత్తగా , షాపింగు కాంప్లెక్సులలా కట్టిన కొన్ని దేవాలయాల్లో పాములు ఉండకపోవచ్చు. కాని మీరు ఏ పురాతన దేవాలయాన్ని సందర్శించినా అక్కడ పాముల కోసం ప్రత్యేకంగా ఓ స్థానం ఉంటుంది. ఎందుకంటే అది జీవ పరిణామక్రమంలో చాలా ముఖ్యమయిన మలుపు. అంతేకాకుండా , ఎన్నో విధాలుగా జీవ ప్రేరేపణకు కారణం అదే.కాలసర్ప దోషం ఉన్నవారు , ప్రత్యేకంగా నాగ పంచమి రోజున నాగ దేవతకు విశేష పూజలు నిర్వహిస్తారు. కాలసర్ప దోషం ఉన్నవారికి అనేక కష్టాలు ఎదురౌతాయి. శారీరక అనారోగ్యం కలుగుతుంది. వృత్తి ఉద్యోగాల్లో ఇబ్బందులు ఎదురౌతాయి. సవ్యంగా జరగాల్సిన పని కూడా ఆగిపోతుంది. ఊహించని అవరోధాలు వస్తుంటాయి. ఏదో రూపంలో మానసిక అశాంతి కలుగుతుంది. అలాంటప్పుడు , నాగ పంచమి నాడు పుట్టలో పాలు పోసి , కాలసర్ప దోష శాంతి చేయించుకోవాలి. దాంతో దోష నివారణ జరిగి , సుఖసంతోషాలు అనుభూతికి వస్తాయి.



# నాగార్జునసాగర్ 14 క్రస్ గేట్లు ఓపెన్

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై:29నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ జలాశయం 14 క్రస్ట్ గేట్లు నేడుతెరుచుకున్నాయి.18 సంవత్సరాల తర్వాతనెలముందుగానే సాగర్ నీటిమట్టం గరిష్ఠ స్థాయికిచేరుకుంది.ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతోసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది.మంత్రులు ఉత్తమ్, అడ్లూరి లక్ష్మణ్ సాగర్ నుంచి14క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.



# నూతన ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మను కలిసిన కాంగ్రెస్ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 29 : మెదక్ జిల్లా.శివంపేట మండల నూతన ఎంపీడీవో గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంకటలక్ష్మమ్మ ను కలిసి శాలువాతో సత్కరించిన పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్. ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మతో బుర్ర మురళి గౌడ్ మాట్లాడుతూ పిల్లుట్ల గ్రామ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉండాలని కోరడం జరిగింది. ఎంపీడీవో సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపులి సతీష్, పెద్దపులి శంకర్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన శారదాంబ ఆలయ నిర్మాణ పనులు.



ప్రారంభోత్సవానికి సర్వంగసుందరంగా సిద్ధమైన ఆలయం. అమ్మవారి విగ్రహానికి 5 లక్షల విరాళం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 29 మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేటలోని శ్రీ బగలాముఖి శక్తిపీఠంలో మరో మందిరం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వేద పండితులు శ్రీ బగలాముఖి శక్తిపీఠ అమ్మవారి ఉపాసకులు, ఆలయ ప్రధాన పూజారి శ్రీ శాస్తుల వెంకటేశ్వర శర్మ సొంత నిధులతో దాదాపు 30 లక్షల రూపాయలతో శారదంబ మాత ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. శృంగేరి జగద్గురు ఆశీస్సులతో జగదాంబ ఆలయ నిర్మాణానికి పూనుకోగా పనులు చివరి దశకు చేరుకున్నాయి. త్వరలోనే విగ్రహా ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయంలో ప్రతిష్టించేందుకుగాను శారదాంబ మాత పంచలోవ విగ్రహాన్ని సమకూర్చేందుకు శివంపేట మండల ఆపద్బాంధవుడు, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ముందుకు వచ్చారు. దాదాపు 5. లక్షల రూపాయల సొంత నిధులతో ఈ విగ్రహాన్ని నిర్మించడానికి శ్రీ బగలాముఖి శక్తిపీఠంకు తీసుకువచ్చారు శృంగేరి జగద్గురు ముహూర్తం నిర్ణయించి శారదాంబ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు గాను ఏర్పాటు చేస్తున్నట్లు వేద పండితులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, మరియు శ్రీ బగలాముఖి అమ్మవారి శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు, శారదాంబ మాత విగ్రహ దాత తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 30 జులై 2025




# ఆపరేషన్ కగారు పేరుతో కమ్యూనిజన్ని అంతం చేయలేరు

కూనమునేని.సాంబశివరావు వలిగొండ జులై 29 ప్రజా గొంతుక ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సిపిఐ నాలుగవ మహాసభకు ముఖ్యఅతిథిగా వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనమునేని సాంబశివరావు మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అన్నారు కేంద్ర ప్రభుత్వం కగారు పేరుతో కమ్యూనిజని అంతం చేయాలని అనుకోవడం అవివేకం అన్నారు ప్రజలు ఉన్నంతకాలం ప్రజా పోరాటాలు ఉన్నంతకాలం కమ్యూనిజాన్ని అంతం చేయడం ఎవరి తరం కాదన్నారు వివిధ కారణాలవల్ల విడిపోయిన కమ్యూనిస్టులు ఏకతాటిపైకి వస్తే దోపిడి వర్గాల రాజ్యాన్ని కూల్చవచ్చన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు ప్రభుత్వం ఏది ఏమైనప్పటికీ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు జిల్లాలోని బునాది గాని కాలువ పిలాయిపల్లి కాలువ గంధముల రిజర్వాయర్ పూర్తి చేయుటకై ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి బోడ సుదర్శన్ జెడ్ చంద్రయ్య బండి జంగమ్మ బాలగోని సత్యనారాయణ కళ్లెం కృష్ణ కొల్లూరు రాజయ్య ఎండి ఇమ్రాన్ ఏశాల అశోక్ బత్తిని యాదగిరి వలిగొండ మండల సిపిఐ కార్యదర్శి స లిగంజి వీరస్వామి సహాయ కార్యదర్శి సల్వార్జి రవీందర్ బాలగోని సత్యనారాయణ అంబటి అంజయ్య కోయగురు రాములు సుద్దాల సాయికుమార్ బోటిగే సుదర్శన్ బోడ సునీత మారోజు నరసింహా నార్కపల్లి మచ్చగిరి ఆంజనేయులు కృష్ణ కుమార్ కట్ట యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయుటకు ఒత్తిడి చేయాలి




వలిగొండ జులై 29 ప్రజా గొంతుక ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం.ఇచ్చిన హామీలను అమలు చేయుటకు ప్రభుత్వంపై.ఒత్తిడి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూ ణంనేని సాంబశివరావుకు ఉద్యమకారుల ఫోరం నాయకులు.వినతిపత్రం అందజేశారు మంగళవారం సిపిఐ మహాసభలకు వలిగొండకు వచ్చిన సందర్భంగా వినతి పత్రం అందజేశారు అలాగే శాసనసభలో ఉద్యమకారుల అంశం లేవనెత్తినందుకు ఉద్యమకారులు సాంబశివరావుకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో టి యు.ఎఫ్. నాయకులు.జోగు అంజయ్య శీలం స్వామి మారగోని శ్రీనివాస్ బత్తిని రవీందర్ ఎక్కల దేవి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# విద్యాలయాల వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి.జే.గణేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాలయాల సమయానికి బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. బడి బస్సులను పునఃప్రారంభించాలి.భద్రాద్రి




కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కేంద్రం మొదలుకొని వివిధ మండలాలలో విద్యాలయాల వద్ద బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని,విద్యాలయాల సమయానుగుణంగా విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని,బడి బస్సులను తిరిగి ప్రారంభించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్సు డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే.గణేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, రామచంద్ర డిగ్రీ మరియు పీజీ కళాశాలలు అదేవిధంగా పలు ప్రైవేటు విద్యాసంస్థలు అనేకం ఉన్నాయి. ఇంటి వద్ద పరిస్థితితుల రిత్యా పేద విద్యార్థులు రవాణా సౌకర్యం పెరగడంతో ఎక్కువ మంది విద్యార్థులు గ్రామాలనుండి విద్యాసంస్థలకు హాజరవుతున్నారు. పట్టణంలోని రామచంద్ర డిగ్రీ కళాశాల పట్టణ చివరలో ఉన్నందున పలు సంక్షేమ హాస్టల్స్ కొత్తగూడెం పట్టణ ఇటు చివరన ఉన్నందువల్ల హాస్టల్ విద్యార్థులు కూడా బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు.ఇదేవిధంగా పలు మండల కేంద్రాలలో కూడా డిగ్రీ, ఇంటర్ కళాశాలలు గ్రామాల చివర ఉన్నాయి.కేవలం బస్టాప్ ల వద్ద మాత్రమే బస్సును ఆపటం వలన విద్యార్థులు ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు.అతికొద్ది బస్సులు మాత్రమే విద్యాలయాల వద్ద ఎప్పుడో ఒకసారి ఆపుతున్నారు.కేవలం కొత్తగూడెం ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు మాత్రమే బస్సు సౌకర్యం ఉన్నది. ఈ సందర్భంలోనే గతంలో నడిపిన బడి బస్సు తిరిగి ప్రారంభించాలని, విద్యాసంస్థల సమయానుకూలంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వి.భార్గవ్ కె.నిఖిల్ వి.నవదీష్.సన్నీ. యశ్వంత్ వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఓంకార్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరి కుప్పల వెంకన్న ఎం సిపియు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్




ప్రజా గొంతుక న్యూస్,(జులై 29)సూర్యాపేట: కామ్రేడ్ ఓంకా ర్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న,ఎంసిపియు జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగులో సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ ఏపూరి సోమన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్, పార్టీ సభ్యురాలు ఏపూరి పిచ్చమ్మ లకు రెండు నిమిషాలు సంతాపం ప్రకటించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎం సిపిఐయు వ్యవస్థాపక నాయకులు, అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ప్రారంభమైన సందర్భంగా మన జిల్లాలో ఆగస్టు 8వ తారీఖున రైతాంగ సమస్యలు, భూ పోరాటాల పై ఓంకార్ పాత్ర అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి వామపక్ష, అఖిలపక్ష పార్టీలను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. కామ్రేడ్ ఓంకార్ ఏపూరు గ్రామంలో జన్మించి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై చట్టసభలలో ప్రజా సమస్యలను తన సమస్యగా భావించి అనర్గళంగా రెండున్నర గంటలు అసెంబ్లీలో మాట్లాడి అసెంబ్లీ టైగర్ గా పేరు పొందారని గుర్తు చేశారు. శతజయంతి వార్షికోత్సవాలను సంవత్సరం పాటు నెలకు ఒక కార్యక్రమం చొప్పున పార్టీ జిల్లా కమిటీ తీసుకొని పనిచేయాలని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఆత్మకూరు ఎస్ మండలం గట్టికల్లు గ్రామంలో బచ్చు కోటయ్య మోరపాక ఉగ్రయ్య ల సహాయ సహకారాలతో విగ్రహ నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేసినందుకు వారికి జిల్లా కమిటీ తరఫున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ గట్టికలు గ్రామంలో విగ్రహ నిర్మాణ చేయుటకు పార్టీ జిల్లా నాయకత్వం పూనుకోవాలని ఆ దిశగా అన్ని గ్రామ శాఖలు పనిచేయాలని తెలిపారు. త్వరగా విగ్రహావిష్కరణకు సహకరించాలని ప్రజలకు ప్రజాతంత్ర వాదులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నక్క శ్రీనివాస్, నలుగురి రమేష్, వేముల పెద్ద నరసయ్య, శ్రీరామోజు ఉమేష్ ,సోమగాని వెంకన్న నూక పంగు వైభవ్, గుంటక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో మహిళలునాగుల పంచమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ 29 07 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాలలోనాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నాగుల పంచమి పురస్కరించుకొని గ్రామంలోని పోచమ్మ రేణుక ఎల్లమ్మ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, నాగులమ్మకు పాలు పరమాన్నం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నాగదేవతకు పూజలు చేయడం ద్వారా కోరిన కోరికలు తీరుతాయని, కష్టాలు తొలగిపోతాయని నమ్మకంతో ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని మహిళలు తెలిపారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూలై 29 : మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా నాగుల పంచమి పర్వదినం సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో, పుట్టలో పాలు పోసి, నాగదేవతకు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పిల్లాపాపలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో,పాడిపంటలతో ఉండాలని నాగదేవతను వేడుకున్నారు.నాగ పంచమి విశిష్టత.శ్రావణమాసం శుక్లపక్షంలోని పంచమి తిధినాడు నాగపంచమి పండుగ వస్తుందని శాస్త్ర వచనం. శ్రావణమాసంలో వచ్చే నాగపంచమి రోజున నాగదేవతను పూజించాలి. నాగ చతుర్థి రోజున ఉపవాస వ్రతాన్ని ప్రారంభించాలి. గరుడ పంచమి గా పిలవబడే నాగపంచమి రోజున సూర్యోదయానికి ముందే నిద్రలేచిగా స్నానమాచరించి ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంటి గడప పూజ మందిరాన్ని పసుపు కుంకుమలు పుష్పాలతో అలంకరించుకోవాలి. నాగదేవత ప్రతిమను నేతితోను, పాలలోను అభిషేకం చేయించి పెరుగును నైవేద్యంగా పెట్టాలి. పూజ అయ్యాక బ్రాహ్మణునికి తాంబూలం, పానకం వడపప్పులతో సహా ఈ నాగ ప్రతిమను దానంగా ఇవ్వాలి. నాగపంచమి రోజంతా ఉపవాసం ఉండి రాత్రి జాగరణ చేయాలి. ఈ విధంగా చేసిన వారికి నాగరాజులు అనుగ్రహిస్తారని పురాణాలు చెబుతున్నాయి. అంతేకాకుండా పాపాల నుండి విముక్తి లభించడం స్వర్ప భయం తొలగిపోవడం వంటివి జరుగుతాయి.

# ఉపాధి హామీ పనులలో అవకతవకలు.

ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుంచి తొలగింపు. ఉత్తర్వులు జారీచేసిన డిఆర్డివో.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 29 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, గోమారం గ్రామంలో 2024 25 సంవత్సరానికి సంబంధించి గ్రామీణ ఉపాధి హామీ పనులలో ఫీల్డ్ అసిస్టెంట్ గా దొంతి లక్ష్మణ్ గౌడ్ అగ్రికల్చర్ పనులలో భాగంగా నాటిన మొక్కలు, పనులు చేసిన వారిపై కాకుండా చేయని వారిపై బిల్లులు వేసి ఫీల్డ్ అసిస్టెంట్ దొంతి లక్ష్మణ్ గౌడ్ భారీగా అవకతవకలు చేశాడని ఏప్రిల్ లో జరిగిన ప్రజా వేదికలో గ్రామస్తులు ఫిర్యాదు చేయగా, జిల్లా అధికారులు గ్రామంలో పూర్తి విచారణ చేసి డిఆర్డిఓ శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుంచి తొలగించినట్లు శివంపేట ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

# నాగార్జునసాగర్ జలాశయం 26 గేట్లు ఓపెన్.



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 29 శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ కు భారీ వరద రావడంతోనాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుప్రస్తుత నీటిమట్టం 587.60అడుగులు.నాగార్జున సాగర్ కు 2,55,811 క్యూసెక్కుల ఇన్ఫ్లో ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లను 5మీటర్లు ఎత్తు కు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు.26 గేట్లు ఎత్తడంతో పర్యాటకుల సందడి కోలాహలంగా పండగ వాతావరణంలా ఉంది

# మల్దకల్ లో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్



ప్రజా గొంతుక ప్రతినిధి/జూలై 29(మల్దకల్) మల్దకల్ మండలం లోని ఎరువుల దుకాణాలని డిఏఓ సక్రియ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన ఎరువుల డీలర్స్ రైతులకి అవసరం మేరకు ఎరువులను అందుబాటులో ఉంచాలని ఈ-పాస్ మెషిన్ ద్వారానే అమ్మకాలు చెయ్యాలని, స్టాక్ బోర్డు ఉంచాలని మరియు ఎంఆర్పీ ధరలకే అమ్మాలని లేనిచో తగు చర్యలు తీసుకుంటారు ఆదేశించారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి కె. రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలో ఎరువుల కొరత లేకుండా రైతులకి చూడాలని సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


# సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయడంలో

# మెదక్ జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయం.

రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి.ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూలై 29 )





ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనం తో కూడిన చట్టంలో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలి.పౌర సమాచార అధికారుల అవగాహన సదస్సులో రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులకుసూచన.మంగళవారం మెదక్ జిల్లా సమాచార హక్కు చట్టం కమిషనర్లు పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సమాచార అధికారులతో ఆర్టిఐ యాక్ట్ అమలు చేయు విధి విధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.మెదక్ జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఇతర కమిషనర్లు, పీవీ శ్రీనివాస్ , బోరెడ్డి ,అయోధ్య రెడ్డి, మోసిన్ పర్వీన్, వైష్ణవి మేర్ల, దేశాల భూపాల్ రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల బొకేతో స్వాగతం పలికారు, అనంతరం చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ గౌరవ వందన స్వీకరించి, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తదుపరి ప్రజావాణి హాలులో పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సుకు ఇతర కమిషనర్లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టి మొదటిగా మెదక్ జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అన్నారు మెదక్ జిల్లాలో ఆర్టిఐ యాక్ట్ సమర్థవంతంగా అమలవుతుందన్నారు.సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు ,నిధుల వినియోగం ,అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు.సెక్షన్లు, సబ్ సెక్షన్లపై క్షుణ్ణంగా చదివి పౌర సమాచార అధికారులు సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన ఉందన్నారురాష్ట్రంలో ఉన్న29 ప్రభుత్వ శాఖలలో 15 శాఖలలో ఏం కేసులు లేకపోవడం హర్షించ దగ్గ విషయంగా పేర్కొన్నారు.136 దేశాలలో %=×ాాజు% అమలులో ఉందన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారుతనం ఎంత అవసరమో పారదర్శకత అంతే అవసరమని ఆర్టి.ఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారితనం పారదర్శకత సార్ధకత స్థాయికి వెళ్తాయని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషన్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషన్ దగ్గర పెండింగ్లో ఉన్నాయ ని తెలిపారు ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల వద్ద సిటిజన్ షాట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.సహేతుక కారణాలు చూపించకుండా ఆర్టిఐ అక్ట్ దరఖాస్తులను తిరస్కరించకూడదని చెప్పారు.సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అందరూ బాధ్యతగా తీసుకొని వీలైనంత తొందరగా సమాచారం ప్రజలకు అందించాలన్నారు రాబోవు ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తులు ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని చెప్పారు రెండు నెలల్లో 30 శాఖల కేసులకు పూర్తిగా పరిష్కరించి జీరో కేసులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 11 జిల్లాలను ఎంపిక చేసుకుని సమాచార హక్కు చట్టం ద్వారా పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించి చట్టంలోని సెక్షన్లు, పూర్తిగా వివరిస్తున్నామన్నారు ద్వారా కేసులను పూర్తిగా పరిష్కరించవచ్చన్నారు. అందరికీ సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు 22 జిల్లాల్లో 17 శాఖలు వచ్చే మార్చి లోపు అన్ని కేసులకు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చూస్తామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు జవాబు దారి తనం పెంచడంలో అవగాహన సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారుజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే విధంగా అధికారులకు పలు ఆదేశాలిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ శాఖల పూర్తి నిబంధనలను అనుసరిస్తూ ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. అంతకుముందు మిగతా పౌర సమాచార కమిషనర్లు సమాచార హక్కు చట్టంపై నియమ నిబంధనలను పౌర సమాచార అధికారులకు సుదీర్ఘంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, జిల్లాలోని వివిధ శాఖల పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.మెదక్ జిల్లాలో సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయం రాష్ట్ర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కితాబు.ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనం తో కూడిన చట్టంలో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలి.పౌర సమాచార అధికారుల అవగాహన సదస్సులో రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులకుసూచన.మంగళవారం మెదక్ జిల్లా సమాచార హక్కు చట్టం కమిషనర్లు పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సమాచార అధికారులతో ఆర్టిఐ యాక్ట్ అమలు చేయు విధి విధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.మెదక్ జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఇతర కమిషనర్లు, పీవీ శ్రీనివాస్ , బోరెడ్డి ,అయోధ్య రెడ్డి, మోసిన్ పర్వీన్, వైష్ణవి మేర్ల, దేశాల భూపాల్ రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల బొకేతో స్వాగతం పలికారు, అనంతరం చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ గౌరవ వందన స్వీకరించి, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తదుపరి ప్రజావాణి హాలులో పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సుకు ఇతర కమిషనర్లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టి మొదటిగా మెదక్ జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అన్నారు మెదక్ జిల్లాలో ఆర్టిఐ యాక్ట్ సమర్థవంతంగా అమలవుతుందన్నారు.సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు ,నిధుల వినియోగం ,అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు.సెక్షన్లు, సబ్ సెక్షన్లపై క్షుణ్ణంగా చదివి పౌర సమాచార అధికారులు సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన ఉందన్నారురాష్ట్రంలో ఉన్న29 ప్రభుత్వ శాఖలలో 15 శాఖలలో ఏం కేసులు లేకపోవడం హర్షించ దగ్గ విషయంగా పేర్కొన్నారు.136 దేశాలలో %=×ాాజు% అమలులో ఉందన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారుతనం ఎంత అవసరమో పారదర్శకత అంతే అవసరమని ఆర్టి.ఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారితనం పారదర్శకత సార్ధకత స్థాయికి వెళ్తాయని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషన్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషన్ దగ్గర పెండింగ్లో ఉన్నాయ ని తెలిపారు ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల వద్ద సిటిజన్ షాట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.సహేతుక కారణాలు చూపించకుండా ఆర్టిఐ అక్ట్ దరఖాస్తులను తిరస్కరించకూడదని చెప్పారు.సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అందరూ బాధ్యతగా తీసుకొని వీలైనంత తొందరగా సమాచారం ప్రజలకు అందించాలన్నారు రాబోవు ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తులు ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని చెప్పారు రెండు నెలల్లో 30 శాఖల కేసులకు పూర్తిగా పరిష్కరించి జీరో కేసులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 11 జిల్లాలను ఎంపిక చేసుకుని సమాచార హక్కు చట్టం ద్వారా పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించి చట్టంలోని సెక్షన్లు, పూర్తిగా వివరిస్తున్నామన్నారు ద్వారా కేసులను పూర్తిగా పరిష్కరించవచ్చన్నారు. అందరికీ సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు 22 జిల్లాల్లో 17 శాఖలు వచ్చే మార్చి లోపు అన్ని కేసులకు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చూస్తామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు జవాబు దారి తనం పెంచడంలో అవగాహన సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారుజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే విధంగా అధికారులకు పలు ఆదేశాలిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ శాఖల పూర్తి నిబంధనలను అనుసరిస్తూ ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. అంతకుముందు మిగతా పౌర సమాచార కమిషనర్లు సమాచార హక్కు చట్టంపై నియమ నిబంధనలను పౌర సమాచార అధికారులకు సుదీర్ఘంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, జిల్లాలోని వివిధ శాఖల పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో వన మహోత్సవం

**ప్రజా గొంతుక న్యూస్, జూలై 29/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐఆర్ఎస్) ఈరోజు కొత్తగూడెం ఏరియాలోని జీకేఓసీ డంప్ యార్డ్లో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు చైర్మన్కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.పర్యావరణ పరిరక్షణకు సింగరేణి కృషిచైర్మన్ ఎన్ . బలరాం మాట్లాడుతూ, మొక్కలు నాటడంలో సింగరేణి సంస్థ ఎప్పుడూ ముందుంటుందని, బొగ్గు ఉత్పత్తితో పాటు మొక్కలు తప్పనిసరిగా నాటాలని అన్నారు. చుట్టుపక్కల ప్రభావిత ప్రాంతాల ప్రజలను కూడా మొక్కలు నాటి వాటిని పరిరక్షించేలా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇప్పటివరకు 19,775 మొక్కలు నాటామని, ఈరోజు కార్యక్రమంలో 225 మొక్కలు నాటి మొత్తం 20,000 మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తానని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి మొక్కను నాటడాన్ని బాధ్యతగా స్వీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణ సమతుల్యం ఏర్పడి, ప్రకృతి విపత్తులు సంభవించకుండా ఉంటాయని ఆయన ఉద్ఘాటించారు.కొత్తగూడెం ఏరియాలో భారీ వృక్షారోపణ ప్రణాళికలుకొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, వన మహోత్సవంలో భాగంగా కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన 85 హెక్టార్లలో 3.5 లక్షల మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. చైర్మన్ ఒక్కరే 20 వేల మొక్కలు నాటి మన అందరికీ ఆదర్శంగా నిలిచారని, ఈరోజు కొత్తగూడెం జీకే ఓసీ డంప్పై 225 మొక్కలు నాటడం ద్వారా ఈ రికార్డు సొంతం అవుతుందని, ఈ రికార్డును కొత్తగూడెం ఏరియాలో నెలకొల్పడం ఎంతో గర్వించదగిన విషయమని అన్నారు.సింగరేణి చైర్మన్కు విశ్వగురు వరల్డ్ రికార్డు గుర్తింపుచైర్మన్ ఎన్. బలరాం మొక్కలు నాటడంలో చేసిన కృషికి గుర్తింపుగా విశ్వగురు వరల్డ్ రికార్డ్స్లో చోటు దక్కింది. ఆరేళ్లలో సింగరేణిలో 35కు పైగా చిట్టడవులను సృష్టించి, దేశంలో 20 వేల మొక్కలను నాటిన మొదటి సివిల్ సర్వీసెస్ అధికారిగా ఆయన రికార్డు నెలకొల్పారు. ఈ సందర్భంగా 'సర్టిఫికేట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్'తో విశ్వగురు సంస్థ చైర్మన్ ని సన్మానించింది.అనంతరం జీఎం (సీడీఎన్) ఎస్.డి.ఎం. సుభాని, చైర్మన్ ఆరేళ్లలో సింగరేణి ఏరియాల్లో నాటిన ప్లాంటేషన్లపై రూపొందించిన దృశ్యరూపక పుస్తకాన్ని చైర్మన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.పుట్టినరోజు శుభాకాంక్షలు మరియు స్ఫూర్తిదాయక సందేశంఈ వన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఇతర ప్రముఖులు చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మనం అందరం ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి భావితరాలకు సమతుల్యమైన వాతావరణం అందించడంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చైర్మన్తో పాటు డైరెక్టర్ (ఈ %డ% ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ %డ% ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు (ఐఏఎస్), కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ కృష్ణగౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, జీఎం (సీడీఎన్) ఎస్.డి.ఎం. సుభాని, మర్ది కర్ణాకర్ రెడ్డి (ఎంటర్ప్రెన్యూర్, లిగ్నేంటింగ్ మైండ్స్ స్మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వాక్ ఫర్ వాటర్), సత్యవోలు రాంబాబు (ఎండి, విశ్వగురు వరల్డ్ రికార్డ్స్), జీఎం ఎన్విరాన్మెంట్ బి. సైదులు, ఎస్ఓ టు జీఎం జి.వి. కోటిరెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసీ ఎం. రమేష్, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జె. గట్టయ్య, కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఎం.వి. నరసింహారావు, ఏజీఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం (ఐఈడీ) ఎన్. యోహన్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ టి. సత్యనారాయణ, ఫారెస్ట్ మేనేజర్ హరినారాయణ, జీకేఓసీ మేనేజర్ రామచంద్ర మురళి, ఐటి మేనేజర్ శేషశ్రీ, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జీకేఓసీ ఓసీ అధికారులు, ఇతర నాయకులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, ఎస్ఎన్పీసీ సిబ్బంది మరియు డీఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు (వెనుకబడిన తరగతులకు) కనీసం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ప్రభుత్వాన్ని,అన్ని రాజకీయ పార్టీలను గట్టిగా డిమాండ్ చేశారు.వరంగల్ నగరంలో పత్రికా సమావేశంలో మాట్లాడిన ఆయన,రాష్ట్రంలోని బీసీ వర్గాలు పౌరసేవలు,రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ,వారికి న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించడంలో అధికార,విపక్ష పార్టీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.రాజనాల శ్రీహరి మాట్లాడుతూ...బీసీలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే చూస్తున్నారు.ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం,తర్వాత మర్చిపోవడం అధికారి పార్టీల ధోరణి అయిపోయింది.ఈసారి బీసీ సమాజం మోసపోవడం లేదు.రాజకీయ పార్టీలన్నీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించినప్పుడే మేము మద్దతు ఇవ్వడం జరుగుతుంది అని హెచ్చరించారు.ఇప్పటికే పలు రాష్ట్రాల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని గుర్తుచేసిన ఆయన,తెలంగాణలోనూ అదే తరహాలో ముందడుగు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బీసీల సామూహిక శక్తిని చాటిచెప్పే అవకాశమని పేర్కొన్నారు.బీసీ సంఘాలు,నేతలు ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 30 జులై 2025



# పత్తి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

మండల వ్యవసాయ శాఖ అధికారి బి,రామకృష్ణ.మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిధి::(ఏలూరి,బాలకృష్ణ) జులై:29: ఇటీవల కురిసిన అధిక వర్షాల నేపథ్యంలో ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న పత్తి పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మరియు సస్యరక్షణ చర్యల గురించి మంగళవారం రోజు సిద్ధిపేట జిల్లా, మద్దూరు మండలం లో రైతులకు వివరించడం జరిగింది. ఎక్కడైతే వర్షాల కారణంగా పత్తి పొలాల్లో నీరు నిలిచి ఉంటుందో, అక్కడ పత్తి మొక్కలు చనిపోయే అవకాశం ఉంటుంది, కాబట్టి రైతులు లీటర్ నీటిలో మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ ను కలిపి చెట్టు మొదలులో స్ప్రే చేసుకోవాలని తెలిజేశారు. అలాగే పచ్చ దోమ, పినుబంక ఆశించే అవకాశం ఉందని, దాని నివారణకు ఎకరానికి 250 ఎం.ఎల్ చొప్పున ఇమిడా క్లో ప్రిడ్ మందులు పిచికారి చేయాలని, ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా రైతులు పాటించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో రైతులు కనకయ్య, జీవన్ మరియు ఏఈఓ రాజు తదితరులు పాల్గొన్నారు.




# పంచాయితీ కార్యదర్శులకు భారంగా మారుతున్న నిర్వహణ...!

నిధులు లేక ముందుకు సాగని పనులు వలిగొండ జులై 29 ప్రజా గొంతుక ప్రతినిధి.గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు పూర్తి అయి దాదాపు 18 నెలలు పూర్తి కావస్తున్న నిధులు లేక పనులు ముందుకు సాగడం లేదు. మండల కేంద్రమైన వలిగొండ తో పాటు వివిధ గ్రామాల్లో గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులకు నిర్వహణ భారంగా మారుతుంది. గ్రామాల్లో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టడం తో పాటు ఇంటింటా తిరుగుతూ చెత్తను ట్రాక్టర్లు సేకరించి డంపింగ్ యార్డులు వేయడం వంటి పనులు చేపట్టాలి. అదేవిధంగా వర్షాకాలం కావడంతో దోమల బెడదను నివారించేందుకు విధిగా ఫాగింగ్ను నిర్వహించాలి. ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు బోరు మోటర్లను ఎప్పటికప్పుడు రిపేరు చేయాలి. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ సైతం చేపట్టాలి. శానిటేషన్ మెటీరియల్ కు అవసరమైన నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు సొంతంగా కొంత ఖర్చు చేస్తూ నెట్టుకొస్తున్నారు. దాదాపు 16.నెలల నుండి గ్రామపంచాయతీలకు నిర్వహణకు అవసరమయ్యే నిధులు రాక ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలవకుండా కార్యదర్శులు పనులను ముందుకు సాగిస్తున్నారు. నిధుల కొరతతో పంచాయితీల్లో అభివృద్ధి నత్త నడకన సాగుతుంది. పాలకవర్గాల గడువు తీరిన తర్వాత పంచాయతీలకు నిధులు రాక పంచాయతీల్లో పనులు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం స్పందించి పాలకవర్గాలకు ఎన్నికలు జరిగే వరకైనా గ్రామపంచాయతీలకు రోజువారి నిర్వహణకు అవసరమైన నిధులు మంజూరు చెయ్యాలని కోరుతున్నారు.



# శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఘనంగా నాగ పంచమి పూజలు

ప్రజా గొంతుక న్యూస్, (జులై 29) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో శ్రావణ శుద్ధ పంచమి (నాగ పంచమి) సందర్భంగా మంగళవారం ప్రత్యేక అభిషేకాలు, శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక ఆకు పూజలు, శ్రావణ మంగళ గౌరీ దేవి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ దేవాలయంలో వేం చేసి ఉన్న మానసా దేవి, శ్రీ సంతాన నాగదేవత అమ్మవార్లకు ప్రత్యేకంగా భక్తుల స్వహస్తాలతోటి పంచామృత అభిషేకం నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, ఆకు పూజ వడమాల సేవా కార్యక్రమం నిర్వహించారు. శ్రావణమాసం మంగళవారం పురస్కరించుకొని మంగళ గౌరీ దేవి వ్రతము నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, సహాయ కార్యదర్శి ఉప్పల రమేష్, కమిటీ సభ్యులు కక్కిరెనీ పద్మ, భక్తులు గుండా సువర్ణ, బండారు వనజ,కొప్పుల పద్మావతి, రేణుక, శ్రావ్య, దేవాలయ సహాయ అర్చకులు అశోక్ మిశ్రా దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# పుట్టినరోజు వేడుకకు రావాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి గ్రీటింగ్స్ కార్డు అందజేత.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మర్రిగూడ మండలంఅజ్జిలాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దండేటికార్ అంజయ్య గారి మనుమడు హిమన్స్,మొదటి పుట్టినరోజు సోమవారం 4 వ తారీకున పుట్టినరోజు వేడుకకు హాజరువల్సిందిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని,శంషాబాద్ విమానాశ్రయం వద్ద,మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, మర్రిగూడ మండల కాంగ్రెస్ మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, అజ్జలపురంమాజీ సర్పంచ్ దండేటికార్ అంజయ్య, దండేటికార్ మల్కి, మేగవత్ గోపాల్ మార్యాదపూర్వకంగా కలిసి గ్రీటింగ్స్ కార్డు అందించి ఆహ్వాని%శీ%చడం జరిగింది.




# పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటుతో పర్యావరణంపై అవగాహన పెరుగుతుంది

డీఈఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- నాగర్ కర్నూల్ మండలం ఎండబెట్ల గ్రామంలోని ప్రాథమిక మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) శ్రీ ఏ. రమేష్ కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, విద్యార్థులకు అందించే భోజన నాణ్యత, ఉపాధ్యాయుల హాజరు వంటి అంశాలను సమీక్షించారు. డీఈఓ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్య అత్యంత ప్రాధాన్యమైనవని, అందుకు అనుగుణంగా నాణ్యమైన భోజనం అందించాల్సిన అవసరం ఉందన్నారు. రోజువారీ మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. భోజన నాణ్యతపై విద్యార్థుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గణిత, ఇంగ్లీష్ సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల ప్రగతిపై అభిప్రాయం వ్యక్తం చేశారు.కిచెన్ గార్డెన్ పై ప్రత్యేక దృష్టిప్రాథమిక పాఠశాలలో ఏర్పాటైన కిచెన్ గార్డెన్‌ను పరిశీలించిన డీఈఓ, అక్కడ పండిస్తున్న ఆకుకూరలు, కూరగాయల మొక్కల పై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులలో పర్యావరణంపై అవగాహన పెంపొందించడంలో ఇటువంటి గార్డెన్ల పాత్ర ఎంతో ముఖ్యమని అభిప్రాయపడ్డారు.డీఈఓ రమేష్ కుమార్ వ్యాఖ్యలు "పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు వల్ల విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణంపై అవగాహన పొందటమే కాక, మొక్కల పెంపకం, నేల ఆరోగ్యం, పర్యావరణ వ్యవస్థలపై బోధన లభిస్తుంది. తాజా కూరగాయల వినియోగంతో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవడతాయి," అని డీఈఓ రమేష్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా కిచెన్ గార్డెన్ అభివృద్ధి దిశగా సూచనజిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లను ఏర్పాటుచేయాలని డీఈఓ సూచించారు. ఆయన్ని వెంట డీఈఓ కార్యాలయ పర్యవేక్షకురాలు సుజాత, ఇన్చార్జి ఏయంఓ కిరణ్ కుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# మల్లంపేటలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు




ప్రజాగొంతుక (పాపన్నపేట, జూలై 29) రైతులతో పాటు అన్ని వర్గాల వారికి వివిధ రకాల రుణ సౌకర్యం కల్పిస్తున్నామని పాపన్నపేట డిసిసిబి బ్యాంక్ మేనేజర్ జాదవ్ కిషన్ పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని మల్లంపేటలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాంకుల నుండి తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తే కలిగే లాభాలపై వివరించారు. .. అదే విధంగా మహిళ సంఘాలకు 20లక్షల రుణాలు అందజేసినట్లు వెల్లడించారు. బంగారు ఆభరణాలపై ఇతర బ్యాంకుల కన్నా తక్కువ వడ్డీకే ఋణం అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ బ్యాంకులో రైతులకు అన్ని రకాల లోన్లతో పాటు విద్యార్థులకు స్వదేశీ,విదేశీ విద్య,వాహన ఋణాలు, అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే తమ బ్యాంకులో లాకర్ సౌకర్యం కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాపురెడ్డి, సాయినాథ్ రావు, బ్యాంకు సిబ్బంది నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 7న గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ గోడ పత్రికల ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ గోడ పత్రికలను పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట పట్టణంలోని నియోజకవర్గ కార్యాలయం ఆవరణలో బీసీ నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆగస్టు 7వ తేదీన గోవా రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ లను జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. గోవా యూనివర్సిటీ దగ్గరలో ఉన్న శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం లో జరిగే గోడ పత్రికలను నర్సంపేట పట్టణంలో ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మేమెంతో మాకంత వాటా దక్కాలని, దేశవ్యాప్తంగా తక్షణమే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో బీసీల రిజర్వేషన్లు పెంచాలని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శులు చెన్నూరి రవి ముదిరాజ్, బొనగాని రవీందర్ నర్సంపేట మండల ఉపాధ్యక్షులు భేతి విశ్వబంధు, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్ యాదవ్ సంకటి శ్రీనివాస్ గౌడ్ పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, గుండు బాబ్జీ, మద్దెల కొమురయ్య యాదవ్, గుంటుక రాజ్ కుమార్ తడిగొప్పుల ప్రవీణ్ కుమార్, కామిశెట్టి రమేష్, బోళ్ల రవీందర్, కందికొండ సురేష్ భవ్య లలిత, శ్రావ్య, జ్యోతి, అంకిత అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంజీఎం లో టెండర్ విధానాన్ని రద్దుచేసి కర్పొరేషన్ రూపకంగా తీసుకోవాలి

శానిటేషన్,పేషంట్ కేర్,సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులు ఆరోగ్య శాఖ మంత్రికి వినతి పత్రం



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఎంజీఎం పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ శానిటేషన్ పేషెంట్ కేర్ మూడు విభాగాల కార్మికుల జీతాల పెంపు ఉద్యోగ భద్రత టెండర్ విధానాన్ని రద్దు చేసి అందర్నీ కార్పొరేషన్ రూపకంగా తీసుకోవాలి.ప్రతి ఒక్కకార్మికుడికి జీతాము పేస్లిప్ ఇవ్వాలి మొదలగు సమస్యల పరిష్కారం గురించి తెలంగాణ ప్రభుత్వ హాస్పిటల్లలో పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ శానిటేషన్ పేషెంట్ కేర్ మూడు విభాగాల కార్మికుల సమస్యల పరిష్కారం గురించి ప్రతి ఒక్క జిల్లా నుండి ఇద్దరి కార్మికుల చొప్పున పాల్గొని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహకి మర్యాదపూర్వకంగా లెటర్ రుపకంగా మెమోరాండం ఇవ్వడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో ఎంజీఎం హాస్పిటల్ వరంగల్ నుండి గొర్రె నాగరాజు,నడిగట్టు విజయ్,టీ.మహేష్ అలాగే ఇతర జిల్లాల హాస్పిటల్ నాయకులు నరేష్ సైదన్న అనిల్ కుమార్ రమక్క నాగరాజు గడ్డం మహేందర్ మొదలగు కార్మికులు పాల్గొని మంత్రికి లెటర్ ఇవ్వడం జరిగినది.లెటర్ తీసుకున్న మంత్రి సానుకూలంగా స్పందించి మాకందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చినారు.త్వరలోనే జీతాలు పెంచి టెండర్ విధానాన్ని రద్దు చేసి అందరినీ కార్పొరేషన్ రూపకంగా రిక్రూమెంట్ చేస్తామని హామీ ఇచ్చినారు.

బుధవారం 30 జులై 2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చినుకు పడితే చిత్తడే....గ్రామంలో బురద మాయం గా విధులు

మొండి వర్రె గ్రామం లో డ్రైనేజీ నిర్మాణం వెంటనే చెపట్టాలి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నిమ్మల మధు డిమాండ్
ప్రజా గొంతుక జూలై 29 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి:మొండి వర్రె గ్రామంలో వీధులు బురద మాయం గా మారినయని వెంటనే గ్రామానికి డ్రైనేజీ నిర్మాణం చెపట్టాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు నిమ్మల మధు డిమాండ్ చేశారు.మంగళవారం మండల పరిధిలోని మొండి వర్రె గ్రామాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో మాస్ లైన్ కార్యక్రమంలో సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొండి వర్రె గ్రామంలో వీధులు బురద మాయం గా మారినయని బురద లో దోమలు,ఈగలు విపరితంగా ఉన్నాయని దోమలు శౌర్య విహారం చేస్తున్నాయని గ్రామస్తులు విషజ్వరాలు,వివిధ రోగాల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు.గ్రామంలో రోడ్డు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు.గ్రామంలో సమస్యలతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుంటే గ్రామ పంచాయతీ సెక్రటరీ పర్యవేక్షణ లోపం ఉందని ప్రజల సమస్యలు తెలుసుకోవాడం లో పంచాయతీ సెక్రటరీ విఫలం చెందారని నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ సెక్రటరీ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వర్షా కాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న నేటికీ దోమల మందు పిచికారి చేయించలేదని గ్రామాల పరిశుభ్రత పట్టించుకోవడం లేదని విమర్శించారు.గ్రామంలో బెస్ మెంట్ పూర్తి అయి ఇందిరమ్మ ఇల్లు నెలల గడుస్తున్నా బిల్లులు చెల్లించడం లో పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు.వర్షాం కురిస్తే గ్రామంలో వరద వచ్చి కొంత మంది ఇండ్లు మునిగి పోతున్నాయని అన్నారు.తక్షణమే ఉన్నత స్థాయి అధికారులు స్పందించి మొండి వర్రె గ్రామంలో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోర్రా జోగయ్య,బోర్రా శ్రీను,కుర్సం కన్నయ్య,వూకె చుక్కయ్య,కుర్సం పోతురాజు, సీతమ్మ,శ్రీను,కమల,బోర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):గీసుగోండ మండలం కొమ్మల శ్రీ లక్ష్మినర్సింహా స్వామి గుడి ఆర్చి గేట్ నుండి గుట్ట వరకు నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు(కోటి 45 లక్షలు)కొమ్మల ఆర్చ్ వద్ద మరియు బొడ్డుచింతలపల్లి నుండి నాగయ్యపల్లి వరకు(ఓక కోటి 93 లక్షలు రూపాయలు)ఆలాగే.బొడ్డుచింతలపల్లి నుండి బాలయ్యపల్లి వరకు(కోటి యాభై లక్షలు)నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు బొడ్డు చింతలపల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి.

బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా,బొంగోని సురేష్ గౌడ్.మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:29:సిద్దిపేట



జిల్లా, మధ్దూరు మండలం, లద్నూరు గ్రామంలో మంగళవారం రోజు, భారతీయ జనతా పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి అధ్యక్షతన, స్థానిక సంస్థల కార్యశాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం గ్రామానికి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు తెలియజేశారు. ప్రస్తుత రోజుల్లో ప్రతీ గ్రామాల్లో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి బీజేపీ ప్రభుత్వం గ్రామపంచాయతీ కి నేరుగా నిధులు పంపించడం వల్లనే అని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తామని. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని. గ్రామ స్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలని అన్నారు. భారత ప్రధాని మోడీ సర్కార్ మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇచ్చిందని, గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండని, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లద్నూర్ గ్రామం బీజేపీ కి మంచి పట్టున్న గ్రామమని బూత్ స్థాయి నుండి ఇంకా బలోపేతం చేయాలనీ పిలుపునిచ్చారు, అదేవిధంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బారి ఎత్తున బీజేపీ లోకి రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి బియ్య రమేష్, బొంగోని బాలు, సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ రాపాక బుచ్చిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మనోజ్ కుమార్,రామకృష్ణ రెడ్డి, మండల నాయకులు రవీందర్ రెడ్డి,వీరయ్య,గోవిందచారి,ఉపేందర్,ఐలయ్య,శరత్,రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# నాల్గవ తరగతి ఉద్యోగులకు జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలి

ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ప్రజాగొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

ఎన్ హెచ్ ఎం లో పనిచేయుచున్నటువంటి కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని గత 3 సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహించిన ఫలితం రాలేదు.ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ నాలుగవ తరగతి ఉద్యోగులకు జీవో నెంబర్ 60 ప్రకారం15,600రూపాయలు రావాల్సి ఉన్నప్పటికీ కేవలం 10,400 ఇవ్వడం కరెక్ట్ కాదని నాలుగవ తరగతి ఉద్యోగులకు అన్యాయం చేశారని వెంటనే ఉద్యోగులకు న్యాయం చేయాలని,ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోటీలోని ఎన్ హెచ్ ఎం డైరెక్టర్ కార్యాలయం ముందు జూలై 26న మహాధర్నా నిర్వహించటం జరిగింది.కానీ ఇది జరిగి ఇప్పటికీ మూడు రోజులు అవుతున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు.వెంటనే నాలుగో తరగతి ఉద్యోగులకు కనీస వేతనాలు పెంచాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటీయూసీ అనుబంధం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు.ఎన్ హెచ్ ఎం లో అధికారులు ఈ సంస్థలో పనిచేయుచున్నటువంటి కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తున్నారని ఇందులో కొంత మందికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జీతాలు చెల్లిస్తూ కింది స్థాయి 4వ తరగతి ఉద్యోగులకు మాత్రం వారి పొట్ట కొడుతూ శ్రమదోపిడికి గురిచేయుచున్నారని వారు విమర్శించారు.తక్షణమే జీవో నెంబర్1195లో నాలుగో తరగతి ఉద్యోగులకు15,600 తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఇది పేదల ప్రభుత్వం.. ..సమతా ప్రకాష్

నూతన రేషన్ కార్డుల పంపిణీ హర్షణీయం.. సమతా ప్రకాష్ పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా భరోసా ఇస్తుంది ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా బారాసోను ఇస్తుంది ఇది పేదల ప్రభుత్వమని... మహేశ్వరం నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సమత ప్రకాష్ అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక రేషన్ కార్డుల పంపిణీ నిర్ణయం ద్వారా పేద ప్రజలందరికీ నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం హర్షనేయమని గత 12 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని ది అని అన్నారు.. ఈ సందర్భంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మహేశ్వరం నియోజకవర్గం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు కొత్తగా వచ్చిన కార్డులతో కలిపి రాష్ట్రంలో మొత్తం కార్డులు లబ్ధిదారులకు సంఖ్య 95.56 లక్షలకు చేరుకుందని..3.09 కోట్లకు పైగా లబ్ధిదారులు ఉన్నారని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దర్శని కథ నుండి ప్రేరణ పొందిన ఈ పథకం నిజమైన సంక్షేమాన్ని ప్రతీక అని అన్నారు గతంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టాన్ని ఆమోదించి పేద ప్రజలకు భరోసా ఇచ్చిందని అన్నారు దీని ద్వారా ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ జనాభాలో 80% మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్నబియ్యం పూర్తిగా ఉచితంగా అందించే రాష్ట్రంగా నిలిచిందన్నారు అటువంటి సన్న బియ్యం పేదలకు ఎంతో సంతోషముగా ఆత్మగౌరవంతో లబ్ధి పొందుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు.. మహేశ్వరం నియోజకవర్గం లో ఇంకా ఎవరైనా... లబ్ధిదారులు ఉంటే.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు పేద ప్రజలందరికీ అండగా.. నిలుస్తూ ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది.. అని సమత ప్రకాష్ తెలియజేశారు

# యూరియా డిఏపి కొరత లేకుండా చూడాలి




ప్రజా గొంతుక జులై 29 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిదమ్మపేట:ఖరీఫ్ సీజన్లో యూరియా డిఏపి కొరత లేకుండా చూడాలనిఅఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి పండూరి వీరబాబు డిమాండ్ చేశారు.మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో యూరియా డిఏపి కొరత లేకుండా చూడాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నుంచి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి,ఇతరా మంత్రులు అధికారులు యూరియా,డిఏపి ఎలాంటి కొరత లేదని అవసరమున్నంత రైతులకు సరఫరా చేస్తామని ప్రకటన మీద ప్రకటన చేస్తున్నారని,వాస్తవానికి క్షేత్రస్థాయిలో దీనికి భిన్నంగా ఉందని అన్నారు.సహకార సంఘాల,డీసీఎంఎస్ కేంద్రాల వద్ద పాసుబుక్కులు చేత పట్టుకొని రైతులు తెల్లవారుజామునే లైన్ కడుతున్నారని,కిలోమీటర్ల దూరంలో గంటల తరబడి లైన్లో ఉన్నా,తీరా అధికారి వద్దకు వెళ్లగానే ఎకరానికి ఒక బస్తా లేదా రెండు బస్తాలు ఇస్తున్నారని రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ఎకరాకి నాలుగు బస్తాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.మరో వైపు డబుల్ ఇంజన్ సర్కార్ కాదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇవ్వవలసిన యూరియా కోట ఇవ్వడానికి అనేక ఇబ్బందులు గురిచేస్తుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయానా నడ్డా వద్దకు వెళ్లి విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం మనకు రావాల్సిన యూరియా కోట సాధించడానికి తెలంగాణ రాష్ట్రంలో రైతు సంఘాలు కలిసి ఐక్య ఆందోళన చేయాల్సిన అవసరం ఉందని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కుంజా పాపారావు,తామ రాముడు,కేసరి వెంకటేష్,తాటి వెంకటేష్,గంగాధర నాగమణి,నాగరాజు,పూనం భవాని,కేసరి పోతురాజు,కేసరి బాలరాజు,తంగేళ్ల మహేష్,ఎస్.కె సైదులు మరియు వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఉచితంగా శానిటరీ ప్యాడ్లు పంపిణీ

ప్రజాగొంతుక (పాపన్నపేట,జులై 29)పేద విద్యార్థులకు చేయూతను అందించే ఉద్దేశంతోనే కేజీబీవీ బాలికలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నామని,జీవన్ ఆధార్ సొసైటీ డాక్టర్ నిహారిక ఫౌండేషన్ ప్రతినిధులు,జేఏసీ ఫౌండర్ నిరుపమా,సక్రుబాయ్ అన్నారు.మంగళవారం పాపన్నపేట కేజీబీవీ లోని 71 మంది విద్యార్థినిలకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఆగస్టు,సెప్టెంబర్ అక్టోబర్,నవంబర్ నెలకు సరిపడ శానిటరీ ప్యాడ్స్ ను అందించామన్నారు.అనంతరం సెక్రెటరీ సక్రుబాయ్ విద్యార్థులకు తమ వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.మెదక్ జిల్లాలో పాపన్నపేట.కొల్చారం.టేక్మాల్. చిన్న శంకరంపేట.కేజీ బీవీలలోని విద్యార్థులకు సరిపడా ప్యాడ్స్ పంపిణీ చేస్తున్నామన్నారు.కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 30 జులై 2025

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుంటే పీ ఆర్ టి యు ఆధ్వర్యంలో ధర్నా



ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై29//ఆగష్టు 15 లోపు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించ కుంటే మహాధర్నా చేపడతామని సామ్యా నాయక్ అన్నారు. పీ ఆర్ టి యు నర్సాపూర్ శాఖ ఆధ్వర్యంలో 2025 పీ ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్న సందర్భంగా మెదక్ జిల్లా పీ ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్ మాట్లాడుతూ ఆగష్టు 15లోపు అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించ కుంటే పీ ఆర్ టి యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామన్నారు. సి పి ఎస్ రద్దు చేయకుంటే సెప్టెంబర్ ఒకటిన పది వేల మందితో ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేపడతామని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చెప్పినట్లు ఆయన తెలిపారు.ఉపాధ్యాయుల తా సెప్టెంబర్ 1న హైదరాబాద్ కు తరలి రావాలని కోరారు.ఉపాధ్యాయులు దాచుకున్న జడ్పీ జి పి ఎఫ్ సరెండర్ బిల్లులు రెండు సంవత్సరాలు గడుస్తున్నా పెండింగులో ఉంచడం శోచనీయమన్నారు.ఆగష్టు 15లోపు పెండింగ్ బిల్లులు అన్ని చేయకుంటే జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున మెరుపు ధర్నాలకు రాష్ట్ర శాఖ పిలుపు ఇవ్వబోతుందన్నారు.అనారోగ్య కారణాల దృష్ట్యా ఆసుపత్రికి వెళ్లిన ఉపాధ్యాయులకు వైద్య బిల్లులు తడిసి మోపెదవుతున్నాయన్నారు.మెడికల్ బిల్లులు చెల్లించలేక ఉపాధ్యాయుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని, బే షరతు గా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వర్తించే విధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కే జి బి వి ఉపాధ్యాయుల కు మినిమం టైం స్కెల్ వర్తింప జేయాలని,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు చెల్లిస్తూ పదోన్నతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.అన్ని గురు కులాల టైం బేబుల్ మార్చాలని,డి ఎల్ అన్ని విడుదలచేసి 2023 పీఆర్సీ ప్రకటించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి పాఠశాలకు ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం పోస్టు మంజూరు చేయాలని,తరగతి ఒక ఉపాధ్యాయుడు ప్రాథమిక పాఠశాలల్లో ఉండే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వీరేశం,మండల అసోసియేట్ అధ్యక్షులు ఇంతియాజ్,రాష్ట్ర కార్యదర్శి లు వేంకటేశ్వర రావు,సుందరయ్య,సురేష్,పాట శాల ప్రధానోపాధ్యాయులు తబస్సు మ్,ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# 12 ఏళ్ల నిరీక్షణకు... ప్రజా ప్రభుత్వం అండ పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా



మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రములో నిర్వహించిన విలేఖరులక సమావేశంలోరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అందుగుల సత్యనారాయణ కందుకూరు మండలం ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మూల హనుమంత్ రెడ్డి మండల ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు సభావత్ గణేష్ నాయక్ ఎగ్గడి కృష్ణ వుండెల బాబురావు గోపిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి, మహేందర్ కుర్మా సుధాకర్ రెడ్డ,దుర్గ ప్రసాద్ లు మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందిని గత పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యక పోగా 10 లక్షలకు పైగా పాత కార్డులు రద్దు చేసి పేదలకు తీవ్ర అన్యాయం చేసి నిసిగ్గుగా నేడు బిఅర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరు లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులు ఇచ్చామంటూ చిలుక పలుకులు పలుకుతాన్నారని అన్నారు.గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిన కాడికి దోచుకుందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని వారు అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారు అన్నారు.

# పాఠశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్,( జులై 29)సూర్యాపేట: శ్రీ చైతన్య పాఠశాల పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు చింత నవీన్ మంగళవారం డిమాండ్ చేశారు. విద్యానగర్ లో శ్రీ చైతన్య పాఠశాలకు సంబంధించిన పుస్తకాలను అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో జులై రెండో తారీఖున మండల ఎంఈఓ, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో డీఈఓ ఆదేశాల మేరకు సూర్యాపేట ఎంఈఓ పాఠశాల కు చెందిన పుస్తక దుకాణాన్ని సీజ్ చేశారు. ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో మంగళవారం పుస్తక దుకాణాన్ని సందర్శించగా ముందు వైపు ద్వారం నుంచి కాకుండా వెనుకవైపు డోర్ నుంచి యధావిధిగా పుస్తకాల ను విక్రయిస్తున్నారని ఎన్ఎస్ యు ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శాశ్వతంగా పుస్తక దుకాణాన్ని సీజ్ చేసే విధంగా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

**ఎంఈఓ వివరణ:**

ఎంఈఓ ను చరవాణిలో సంప్రదించగా ఎన్ ఎస్ యు ఐ నాయకుల ఫిర్యాదు మేరకు డీఈఓ ఆదేశాల మేరకు శ్రీ చైతన్య పాఠశాలకు సంబంధించిన పుస్తక దుకాణాన్ని జులై 2 న సీజ్ చేసినట్లు తెలిపారు.కాగా సీజ్ చేసిన అనంతరం డిఇవో కు రిపోర్ట్ అందజేశానని పేర్కొన్నారు. కాగా పాఠశాల వారు పుస్తక దుకాణానికి సంబంధించి తనను సంప్రదించలేదన్నారు. మరలా ఇదే విషయంపై డిఇఓ కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు.



# మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపండి.: మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)ఫోర్త్ సిటీలో కందుకూర్ మండలంలో ఇతర గ్రామాలు, మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కోదండరెడ్డితో కలిసి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ మినిస్టర్ క్వార్టర్స్ లో పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను శ్రీధర్ బాబుకు కేఎల్ఆర్, రంగారెడ్డి వివరించారు.ఈ సందర్భంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ జీవో సవరణ, మహేశ్వరం మండలం, కందుకూర్ మండలంలోని ఇతర గ్రామాలను కలిపే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి గారే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు.ప్రజాప్రతినిధులు, మహేశ్వరం, కందుకూర్ మండల ప్రజల అభిప్రాయాలపై ప్రభుత్వం సానుకూల ధోరణితో ఉందని కాంగ్రెస్ పెద్దలు తెలిపారు.



# సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక

## ....కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. మంగళవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని మూట పెల్లి గ్రామంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి వైద్య,ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు.శిబిరంలో 84 మందికి కంటి పరీక్షలు చేయగా 12 మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యుతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు పట్టణ తో పాటు మారుముల గ్రామాల్లో విస్తరిస్తున్నామన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 2893 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్,మాజీ జడ్పీలు మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్గం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి, క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్, కట్ల నర్సయ్య,జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్, గ్రామీణ వైద్యులు రమేష్, గ్రామ నాయకులు మండ రమేష్, ఏలేటి రాజేందర్,ఆరె శ్రీనివాస్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడవెల్లి గ్రామంలో.. రెండో విడత బట్టల పంపిణీ

ఎంపీ యుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో రెండవ జత బట్టల పంపిణీ కార్యక్రమం




ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామాల్లో ఎంపీ యుపిఎస్ గుమ్మడవల్లి పాఠశాలలో విద్యార్థుల ఆనందాన్ని రెట్టింపు చేస్తూ, ఈ విద్యా సంవత్సరం లో రెండవసారి రెండవ జత యూనిఫార్ములు పంపిణీ చేయడం జరిగింది. ఈ సంతోషదాయక ఘట్టం అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శోభా మరియు మహిళా సంఘం అధ్యక్షులు రజిత హాజరుతో మరింత వైభవోపేతంగా జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ధర్మానాయక్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను మనవి చేశారు. ఆయన పేర్కొన్న ముఖ్యమైన సౌకర్యాలు: ప్రతి ఉదయం 9 గంటలకు ఆరోగ్యానికి ఉపయోగకరమైన రాగి జావా, బిస్కెట్లు ఒక రోజు తప్పించి ఒక రోజు గుడ్లు ు పోషకాహారంతో నిండి, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ ు విద్యలో ఎలాంటి ఆర్థిక భారము లేకుండా చక్కటి మధ్యాహ్న భోజనము ు రుచికరంగా, శుభ్రంగాఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ు విద్యతో పాటు ప్రతిభకు వేదిక గుణాత్మక విద్య ు విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకై బలమైన పునాదిఈ సదుపాయాలన్నీ కేవలం ప్రభుత్వ పాఠశాలలోనే లభ్యమవుతున్నాయని, అందుకే గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉజ్వల భవిష్యత్తు బాటలో నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎంతో చురుకుగా పాల్గొని, విద్యార్థుల ఆనందాన్ని పంచుకున్నారు. పిల్లల చిరునవ్వులు ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి.

# మోడల్ స్కూల్లో స్పాట్ అడ్మిషన్లు..



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడ్. మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో 8వ తరగతి నుండి 9వ తరగతి వరకు,ఇంటర్మీడియేట్లో మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.రాగిణి తెలిపారు. జులై 30 నుండి ఆగష్టు 3 వరకు టీసీ,స్టడీ సర్టిఫికెట్లతో విద్యార్థులు హాజరు కావాలని అన్నారు. మరిన్ని వివరాలకు 93973 20844 నంబర్ను సంప్రదించాలని కోరారు

# ఎలక్ట్రిక్ బస్సుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి 2,800 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు ప్రతిపాదనను ఆమోదించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్ ప్రశ్నించారు.ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ రక్షణతో పాటు,తెలంగాణ రవాణా రంగానికి నూతన శక్తినిస్తాయని ఎంపీ పేర్కొన్నారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ స్పందిస్తూ,ప్రామాణిక జీసీసీ మోడల్ను మాత్రమే కేంద్రం ఆమోదిస్తోందని తెలిపారు.రాష్ట్రం సూచించిన హైబ్రిడ్ మోడల్ ప్రస్తుతం పథకంలో లేనందున,ఇంకా పరిశీలనలో ఉన్నదని చెప్పారు.ఈ సందర్భంగాఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ...రాష్ట్రం తరపున మరిన్ని అంశాలు లేవనెత్తుతూ కేంద్రం రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విధానాల్లో మార్పులు చేయాలని అభ్యర్థించారు.అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం తరపున 2,800 ఎలక్ట్రిక్ బస్సుల ప్రతిపాదన కోరారు.హైబ్రిడ్ జీసీసీ మోడల్ ద్వారా ఉపాధికి మద్దతు కల్పించాలన్నారు.సిఈఎస్ఎల్ ఆధ్వర్యంలో బస్సుల కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇది పేదల ప్రభుత్వం



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా భరోసాను ఇస్తుంది ఇది పేదల ప్రభుత్వమని 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మక రేషన్ కార్డుల పంపిణీ నిర్ణయం ద్వారా పేద ప్రజలందరికీ నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం హర్షనేయమని గత 12 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్నిది అని అన్నారు.ఈ సందర్భంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి 46వ డివిజన్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.కొత్తగా వచ్చిన కార్డులతో కలిపి రాష్ట్రంలో మొత్తం కార్డులు లబ్ధిదారులకు సంఖ్య 95.56 లక్షలకు చేరుకుందని 3.09 కోట్లకు పైగా లబ్ధిదారులు ఉన్నారని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దర్శని కథ నుండి ప్రేరణ పొందిన ఈ పథకం నిజమైన సంక్షేమాన్ని ప్రతీక అని అన్నారు.గతంలో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత చట్టాన్ని ఆమోదించి పేద ప్రజలకు భరోసా ఇచ్చిందని అన్నారు.దీని ద్వారా ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ జనాభాలో 80% మందికి ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్నబియ్యం పూర్తిగా ఉచితంగా అందించే రాష్ట్రంగా నిలిచిందన్నారు.అటువంటి సన్న బియ్యం పేదలకు ఎంతో సంతోషముగా ఆత్మగౌరవంతో లబ్ధి పొందుతున్నారని వస్కుల శంకర్ తెలియజేశారు.46వ డివిజన్ లో ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే పేద ప్రజలందరికీ అండగా నిలుస్తూ ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది.అని వస్కుల శంకర్ తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ







### బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్1
# నూతన కమిటీ ఏర్పాటు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ కార్యాలయంలో, రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ రాజ భూపాల్ సహకారంతో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్1 నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అందెల శ్రీరాములుని మరియు రాష్ట్ర జిల్లా కార్పొరేషన్ నాయకులను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు.నూతనంగా నియమితులైన బాధ్యతలు:కార్పొరేషన్ ఉపాధ్యక్షులు: క్యారగారి అరవింద్, గుజ్జుల పద్మారావు, అగ్రిసెట్టి సైదులు, ఎ. నర్మదా ప్రధాన కార్యదర్శులు: రావుల మల్లేష్, కొంతం మురళీధర్ రెడ్డికోశాధికారి: అర్చనకార్యదర్శులు: ఎం. ప్రవీణ్ గౌడ్, చైతన్య శెట్టి, ఎస్. రామచందర్, పి. పద్మజకార్యవర్గ సభ్యులు: మోర మహేందర్, వి. మౌనిక, సిహెచ్. స్నేహ, బి. అభిలాష్ రెడ్డి, బిల్లీ గణేష్, కే. కుమార్, దారా సంతోష్, ఎస్. లక్ష్మణ్, గడ్డం మధుతేజ నియమితులయ్యారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, నడిగూడ యాదగిరి, కార్పొరేటర్లు అనిత ప్రభాకర్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మోతిలాల్ నాయక్, నవార్ శ్రీనివాస్ రెడ్డి, మంగపతి నాయక్, చిత్రం శ్రీనివాస్, రేసు నరసింహారెడ్డి, పెరముని నరేష్ యాదవ్, ఈరంకి వేణు గౌడ్ శ్రీనివాస్ నాయక్, మీనాక్షి, తీగల సురేందర్ రెడ్డి, రంగనాథ్, గణేష్ గౌడ్, అంతడుపుల మహేందర్, బంగారు రాహుల్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా నెరవేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /ఆత్మకూర్ జులై 29 :హనుమకొండ జిల్లా ఆత్మకూరు,దామెర ఉమ్మడి మండలాల ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యచరణ కొరకు ఆత్మకూరు మండల కేంద్రంలోని జి ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు,దామెర మండలాల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, వేల్పుల రాజ్ కుమార్ లు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్,రాష్ట్ర నాయకులు మంద ఐలయ్య, కన్నెబోయిన రాజయ్య యాదవ్, వంగాల సమ్మిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అరు గ్యారంటీలు 66 హామీలు 420 మోసాలను మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు వివరిస్తు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో గ్రామ పంచాయతీలు అభివృద్ధి అని,కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చెప్పాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది.గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇల్లు చెప్పుకుంటున్నారు.కానీ ఇందిరమ్మ ఇళ్లలో కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారు.ఈ విషయాన్ని కార్యకర్తలు ప్రజలకు వివరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల స్థానిక సంస్థల ప్రభారి గుజ్జ సత్యనారాయణ రావు,దామెర మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ కావం గురుప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పీ జయంత్ లాల్,జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి,కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, పావుడం మధుకర్ ,ఆత్మకూరు మండలం స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ బయ్యరాజు,దామెర ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి ఆచార్యులు శివప్రసాద్, గండు ముఖేశ్,సూర చందర్, దామెర,ఆత్మకూరు మండలాలకు చెందిన జిల్లా నాయకులు వివిధ మోర్చాల మండల అధ్యక్షులు,మండల నాయకులు,శక్తి కేంద్రం ఇంచార్జిలు,బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిధి::(ఏలూరి,బాలకృష్ణ) జులై:29:జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంగళవారం రోజు సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, బెక్కల్ గ్రామం శివారి తండాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లబ్దిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ నల్లగొప్పుల రాములు మాట్లాడుతూ, అర్హులకు కాంగ్రెస్ నాయకులు ఇండ్లు మంజూరు చేయకపోవడంతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి అర్హులైన వారికి ఇండ్లు మంజూరు చేయించినట్లు తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతంగా సకాలంలో పూర్తి చెయ్యాలని లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు లకావత్ వెంకటేష్ నాయక్, సురేష్, రెడ్యా నాయక్, బీమా నాయక్, ప్రతాప్ నాయక్ లబ్దిదారులు లకావత్ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో మహిళ మృతి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుగుండెపోటుతో మహిళ మృతి చెందిన ఘటన బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జగ్రిపోతుల కవిత(31)ఇంటిదగ్గర పనులు చేసుకుంటుండగా ఆకస్మాస్తుగా కుప్పకూలి పడిపోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన దగ్గర్లోని వైద్యుడికి చూపించగా గుండెపోటుతో అప్పటికే మృతి చెందినట్లు తెలిపాడు. మృతురాలికి భర్త ఒక కొడుకు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# కైదమ్మ కుంట చెరువును సుందరశోభితవనం గా తీర్చిదిద్దుతాము

## : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 29 (ప్రజాగొంతుక) : హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సాస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సీయేస్సార్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరీకరణ పునరుద్ధరణ పనులను ఇరిగేషన్ అధికారుల తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారుననీ, వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు..అదేవిధంగా చెరువు సుందరీకరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (%ఆ+ఆ%) నిర్మాణం అలుగు మరమ్మతులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్ధరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని గాంధీ హామీ ఇచ్చారు. చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల కలుషితం కాకుండా కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని, చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి, ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ఇరిగేషన్ అధికారులు డీఈ నళిని,ఏఈ శ్రీనివాస్, సిఎస్ఆర్ టిం సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి.



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 29 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రశాంతినగర్ కాలనీ మరియు పలు కాలనీలలో సీసీ రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి క్రమబద్దంగా సమకూర్చుమని కార్పొరేటర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈకి ఆదేశించగా వారు సానుకూలంగా స్పందించి తక్షణమే ఎలక్ట్రికల్ సిబ్బందిని పంపి విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలను ఏర్పాటు విధంగా క్రమబద్దీకరణ చర్యలు చేపట్టారు. విద్యుత్ స్తంభాల క్రమబద్దీకరణ పనులను కార్పొరేటర్ గారి ఆదేశాల మేరకు స్థానిక హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 29 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో అభినయ వాణి నృత్య నికేతన్ గురువు బాల త్రిపురసుందరి, వారి తండ్రి కీర్తిశేషులు పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం వర్ధంతి సందర్భంగా "గురు స్మృతి" గ కూచిపూడి నృత్య నీరాజనం సమర్పించారు. వెంపటి చిన సత్యం నృత్యం సమకూర్చిన అంశాలను ప్రదర్శించారు. కొత్తం,వసంత స్వరజతి,నటేశ కౌత్వం,దశావతారం, పలుకు తేనెల తల్లి,వెడలెరా వయ్యారులు,పరులన్నమాట, తిల్లాన అంశాలను శ్రీ సౌమ్య, సంయుక్త, శ్రేయ, వెంకట్, ఇషితా, ఐశ్వర్య, సాయి చరణ్, నేత్ర, అలేఖ్య, సంజన మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.





# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు



ప్రజా గొంతుక// నర్సాపూర్// చిలిపి చెడ్//అరులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చిలిపి చేడ్ రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డులు ఉన్నట్లయితే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలతో పాటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా చికిచ్ఛ పొందే అవకాశం ఉందని అన్నారు.ప్రభుత్వం నుండి వచ్చే అనేకమైన సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రా మానికమని ఆమె తెలిపారు.అదే విధంగా వడ్డీ లేని రుణాలు నర్సాపూర్ నియోజకవర్గ మహిళలందరికీ అందించాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఎవరైతే మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారో వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు.ఇంకా ఎవరికైనా రానివారు ఉంటే మి సేవలో దరఖాస్తు చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం రైతు వేదిక అవరాలో మొక్కలు నాటి నిరూపొసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ధర్మా రెడ్డి,గోపాల్ రెడ్డి,నరసింహా రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,శంకర్ నాయక్,విష్ణు,ప్రవీణ్,అధికారులు ఆర్డీవో తహసీల్దార్,తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎక్స్టెన్షన్ లైన్ ఏర్పాటు





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్క కృషితో మధిర మండలం చిలుకూరు గ్రామంలో మంజూరైన నూతన ఎక్స్టెన్షన్ లైన్లను ఏర్పాటు సందర్భంగా స్తంభాలు ఏర్పాట్లను పరిశీలించిన ఎలక్ట్రికల్ డి ఈ శ్రీనివాస్ ఏ ఈ మైలిలి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంశీకృష్ణ మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య లైన్ ఇన్స్పెక్టర్ కృష్ణ లైన్మెన్ మారిశెట్టి వెంకటేశ్వర్లు అసిస్టెంట్ లైన్మెన్ నాగరాజు చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ శివాలయం కమిటీ మాజీ చైర్మన్ ఇమ్మడి సాంబయ్య టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు అనంత మల్లయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





## రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

ప్రజా గొంతుక – షాద్‌నగర్, జూలై 29:కొత్తూరు మండలానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ తండ్రి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సోమవారం కోళ్లపడకల్ గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆంజనేయులు గౌడ్‌కి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు మాదారం నర్సిములు గౌడ్, గోపాల్ గౌడ్, యువ నాయకులు శివాచారి, నరేందర్ రెడ్డి, శ్రీను గౌడ్, సాగర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 30 జులై 2025



# స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుంది

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావువైసిపి పార్టీతో కలిసి వచ్చే పార్టీలతో ఎన్నికలలో పొత్తు పెట్టుకుంటాం తెలంగాణ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వైయస్ జగన్ అన్న అభిమానులు ఎక్కువగా ఉన్నారు కాబట్టి అందరం కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకుంటున్న పార్టీలను గెలిపించుకుందాం అన్ని రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలను తీరకంగా చూస్తున్నారు కానీ ఈ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర నాయకుల నుంచి మండల నాయకులు వరకు పకడ్బందీ చేసుకుంటున్నారు కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో పుట్టింది ప్రజల వద్దకే పాలన అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు ప్రతి గ్రామంలో పోటీ చేయడానికి లేదా ఆ గ్రామంలో మంచి చేస్తున్నారు అన్న పార్టీతో పొత్తు పెట్టుకొనటానికి మేము సిద్ధం బోనకల్ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు జానేషు మండల నాయకులు మర్రి ప్రేమ్ కుమార్ ఎస్కే నభి సాహెబ్ మంద నాగరాజ్ ముష్టికుంట గ్రామ అధ్యక్షుడు ఎస్కే షరీఫ్ ఎస్.కె రహిమాన్ బంధం నాగభూషణం తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు మెరుగు అశోక్ అన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ జిల్లా,శివనగర్ ముద్దుబిడ్డ ప్రజా నాయకుడు మెరుగు అశోక్ అన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు.వికసించే పుష్పం వెదజల్లే పరిమళంల,జీవితం అంతులేని అవకాశాలను మనకు తెస్తుంది.అవధులు లేని ఆనందాన్ని మనకు పంచుతుంది.ఈ అవకాశాలను అందిపుచ్చుకొని రాబోయే సంవత్సరం జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని నిండు కోరుకుంటూ,రంగురంగుల విరిసేది వసంతంలోని మనసుతో పువ్వులు అందరికీ ఆనందాన్ని ఇచ్చేది నీ స్నేహమే అందుకే నీ పుట్టినరోజు అంట అందరికీ బోలెడంత ఇష్టం.ప్రతి పుట్టినరోజు నీకు రెట్టింపు సంతోషాన్ని అందించాలని కోరుకున్నవి అన్ని జరగాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

# నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎఎంసి వైస్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు



గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన నూతన రేషన్ కార్డులను అర్హులైన కుటుంబాలకు మధిర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి నూతన రేషన్ కార్డును మంజూరు చేసి సన్న బియ్యంను ఉచితంగా పంపిణీ చేయనుంది అని అన్నారు వీరికి త్వరలోనే ఆరోగ్యశ్రీ కూడా గవర్నమెంట్ ద్వారా వర్తింప చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు ఓబుల లక్ష్మారెడ్డి దర్శి కిరణ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి పత్రం అందజేసిన ఉద్యమకారుల ఫోరం నాయకులు




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ పక్ష నేత శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు కు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయించి ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చి దిశగా ప్రయత్నం చేయాలని ఆయను ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని గత అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఆయనకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్, బత్తి రవీందర్ గౌడ్, ఐటి పాముల పుష్ప,ఎక్కల దేవి శ్రీనివాస్ ,కదిరేని స్వామి, కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు శ్రీరాములు, దండ మల్లికార్జున్, బొడిగెసుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# గురుకులపాఠశాలవిద్యార్థులకు ఆరోగ్య పరిక్షలు.



ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబగద్వాల జిల్లా.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇటిక్యాల డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో ఇటిక్యాలగ్రామంలోనిగురుకులపాఠశాలనుసందర్శించి,విద్యార్థులకుఆరోగ్యపరీక్షలునిర్వహించారు.ఇందులో మొత్తం స్కూలు విద్యార్థులు 445 మందిగాను111మంది,విద్యార్థులకుచికిత్సఅందించారు.ఇందులోదగ్గు,జలుబు,తలనొప్పి,అలర్జీ,మరియుజ్వరంతోబాధపడుతున్న10మంది విద్యార్థులను కూడా పరీక్షించడం జరిగిందనీ డాక్టర్ రాధిక తెలిపారు. గురుకులపాఠశాలప్రిన్సిపల్,ఈసురేష్,వైద్యసిబ్బందికిసహకరించారు. అనంతరం డాక్టర్ రాధిక మాట్లాడుతూ,విద్యార్థులకు వ్యక్తిగతపరిశుభ్రత గురించిమరియుఆరోగ్యహ్యాండ్‌వాష్‌గురించివిద్యార్థులకుతగుసూచనలుతెలియజేశారు.విద్యార్థులకుఏమైనాచిన్నచిన్నఆరోగ్యసమస్యలువచ్చినచోవెంటనేప్రాథమికఆరోగ్యకంద్రంనకురావాలనిడాక్టర్,రాధికవిద్యార్థులకుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటేష్, హెల్త్అసిస్టెంట్,శ్రీనివాసులుఏఎన్ఎంఎలిజబెత్ విశ్వనాథమ్మ ఆశ వర్కర్లు మరియుపీహెచ్ సివైద్యసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ మరమ్మత్తులు వెంటనే చేయించాలి



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం తొర్లపాడు గ్రామంలో కట్టలేరు పై ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఉపయోగంలో తీసుకువస్తే సుమారుగా 400 ఎకరాల భూమి రెండు పంటలకు అవకాశం ఏర్పడుతుందని స్థానిక రైతుల విజ్ఞప్తి మేరకు సిపిఎం పార్టీ బృందం లెఫ్ట్ ను సందర్శించి పరిశీలించడం జరిగింది. నాటి కమ్యూనిస్టు ఉద్యమ నేత నల్లమల గిరి ప్రసాద్ గారి సహకారంతో తొర్లపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో కట్టలేరుపై లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. తర్వాత కాలంలో ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై లిఫ్ట్ మోటర్లువిద్యుత్ లైన్లు విద్యుత్ ట్రాన్స్ఫారాలులిఫ్ట్ పైపులు లిఫ్ట్ కాలువలుఅన్ని నిరుపయోగంగా మారాయి. లిఫ్ట్ కొరకు కట్టలేరుపై చెక్ డాం నిర్మించిన ప్రభుత్వం నీటిని తోడి రైతులు కందించేందుకు అవసరమైన పరికరాలు సమకూర్చడం రిపేర్లు చేయించడంలో మాత్రం ఆసక్తి చూపలేదు. కోట్ల రూపాయలతో నిర్మించిన చెక్ డాం నిరుపయోగంగా మారింది. చెక్ డాం పూడికతో నిండిపోయింది. ఈ చెక్ డ్యామ్ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య ఎర్రుపాలెం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ గ్రామ నాయకులు మద్దాల ఏబు గ్రామ రైతులు సూర్య ప్రకాష్ రెడ్డి వీరరెడ్డి కాశిబోయిన శ్రీనివాసరావు,మధవరావు గోపి శీరం రమేష్, అక్షయ్ గంజినబోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్ఓ బాధ్యతతో అంగన్‌వాడీలపై అధిక ఒత్తిడి



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై: 29 బిఎల్ఓ బాధ్యతతో అంగన్‌వాడీలపై అధిక పని ఒత్తిడి కలుగుతుందని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ తరపున మన జిల్లా కలెక్టర్‌ను కలిసి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సెంటర్స్‌లో ఆయాలు లేక టీచర్లు అన్ని రకాల విధులను నిర్వహించవలసి వస్తుంది అన్నారు. అయినప్పటికీ కష్టపడి బిఎల్ఓ విధులు నిర్వహించినప్పటికీ పారితోషికంలో వ్యత్యాసం ఉందన్నారు. ప్రీ ప్రైమరీ సెక్షన్లో అంగన్వాడీ టీచర్లని నియమించాలని విషయాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని కోరారు. అదే విధంగా 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం ఇచ్చే పారితోషకం ఇంతవరకు అందలేదన్నారు. ఈ కార్యక్రంలో అధ్యక్షురాలు జొన్నలగడ్డ వెంకట్‌రమణ, కార్యదర్శి మజ్జిగ సునిత, ట్రెజరీ పుట్ట సునిత తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయములో నాగుల పంచమి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ నాగుల పంచమి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా మహిళా భక్తులు పెద్ద ఎత్తున నాగదేవతకి పంచామృతాభిషేకములు పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా నాగదేవత విగ్రహ దాతలు దండ అరుణ్ కుమార్ హిమబిందు దంపతులు నాగదేవతకి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమం వేద పండితులు శ్రీ పెద్ది కిషోర్ శర్మ గారి వేదమంత్రాలు చరణాల మధ్యన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త గుర్రం వెంకటేష్ , వర్కాల వెన్నెల రవి గౌడ్ తూర్పాటి నరసింహ మరియు పెద్ద ఎత్తున మహిళ భక్తులు పాల్గొన్నారు.

# బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు..





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణ కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాత శిశు ఆసుపత్రి, గోపాల్ పూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గద్దెలపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో వార్డులను క్షుణ్ణంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగుల కొరకు నూతనంగా నిర్మించిన షెడ్ ను పరిశీలించారుగోపాల్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అన్నారు. గద్దెలపల్లి ప్రాథమిక ఆసుపత్రిని పరిశీలించి ఏ.ఎం.సి ప్రొఫైల్ సక్రమంగా నిర్వహించాలని, ఎన్ .సి .డి స్క్రీనింగ్, ఎక్స్ రే .టి.బి. ముక్త్ భారత్ మరియు ఆరోగ్య మహిళ తదితర వాటిపై ఆరా తీశారు. ఓ.పీ సేవలు పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎం.పీ.డీ.వో. శశికళ, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, ఏ.ఈ.పి.ఆర్. అనుదీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సందర్శన వేళలో మార్పు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవోచ్చని కలెక్టర్ తెలిపారు. మిగిలిన రోజులలో అత్యవసర పరిస్థితుల్లో పనుల కోసం అదనపు కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహిస్తున్నందున ఈ స్వల్ప మార్పు తీసుకుని వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల పర్యటన



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ బుదవారం ,30.7.2025 రోజున మధ్యాహ్నం 12.00 గంటలకు చౌటుప్పల పట్టణంలోని లక్కారం దగ్గర ఉన్న ఎస్ ఎం ఆర్ కన్వెన్షన్లో జరిగే మన్నె ఇంద్రసేనారెడ్డి - ఇందిరా గార్ల కూతురు వివాహ వేడుకలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12.30 నిమిషాలకు వలిగొండ రోడ్డులో ఉన్న ఎస్ ఎం రెడ్డి గార్డెన్స్ లో జరిగే భీమనగోని శ్రీరాములు -అండాలు కూతురు వివాహ వేడుకలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12.50 నిమిషాలకు చౌటుప్పల మున్సిపాలిటీ తాళ్లసింగారం లో ఇటీవల మరణించిన గుత్తా శ్రీధర్ రెడ్డి తండ్రి గుత్తా లింగారెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారు.మధ్యాహ్నం1.40 నిమిషాలకు చౌటుప్పల్ మండల పరిధిలోని రెడ్డిబావి గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలగోని జంగయ్య గారు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు.మధ్యాహ్నం 2.30 నిమిషాలకు చౌటుప్పల మండలం అరేగుడెం గ్రామానికి చెందిన ఎన్నేపల్లి రాంరెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసిగ్ పరామర్శిస్తారు.

# ధూపదీప నైవేద్య అర్చక సంఘంపై నిరాధార ఆరోపణలను..
# ఖండించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అర్చక బృందం



ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తెలంగాణ రాష్ట్రంలోని 6,750 మంది ధూపదీప నైవేద్య అర్చకుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వేంకటాద్రి స్వామిపై రాష్ట్ర అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యుడు జక్కాపురం నారాయణస్వామి చేసిన ఆరోపణలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా అర్చక సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం కరీంనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో సమావేశమైన కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల అధ్యక్షులు ఈ ఆరోపణలు నిరాధారమైనవని స్పష్టం చేశారు. ఈ నెల 14, 15, 16 తేదీలలో లోక కల్యాణార్థం, తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కొరకు ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన చండీ కుబేర పాశుపథ యాగం దిగ్విజయంగా పూర్తయిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి యాగాన్ని ప్రారంభించారు. ఇలాంటి కార్యక్రమాల విజయాలను జీర్ణించుకోలేని కొందరు అర్చక సమాఖ్య నాయకులు ఏదో విధంగా ధూపదీప నైవేద్య అర్చక సంఘంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, తెలంగాణ ధూపదీప నైవేద్య అర్చకులను “విభజించు పాలించు” సిద్ధాంతంతో విడదీయాలని ప్రయత్నిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఎత్తుగడలు ఫలించడం లేదని ఇలా నిరాధార ఆరోపణలు చేయడం సమంజసం కాదని వారు తీవ్రంగా మండిపడ్డారు. ఈ పత్రికా ప్రకటన కార్యక్రమంలో రాష్ట్ర ధూప దీప నైవేద్య అధికార ప్రతినిధి వేగ్గళం సంతోష్ శాస్త్రి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి తిరుక్కోవల్లూరు శ్రీనివాసమూర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పరాంకుశం రమేష్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాటిమెట్ల మఠం శివప్రసాద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు మాధవాచార్య, అలాగే వివిధ మండలాల అర్చకులు సువర్ణ రాజేందర్ శర్మ, వద్దేవరం వేణు, కూర్మామాచలం శ్రీనివాసు, కూర్మామాచలం నవీన్ కుమార్, పల్లి ప్రశాంత్, కూర్మాచలం శ్రవణ్ కుమార్, త్రిదండపాణి శ్రీనివాస్ స్వామి, రేబెల్లి సందీప్, తిరునహరి లక్ష్మీనారాయణ స్వామి, వాకులాభరణం శ్రీనివాస స్వామి, అల్లం కాశీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మాకు జీతాలు పెంచాలి







ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుతెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి హైదరాబాదు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని వేతనాల గురించి కలవడం జరిగింది. తెలియజేయ విషయం మేము అనగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాలలో గవర్నమెంట్ హాస్పటల్ మరియు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ నందు పనిచేస్తున్న పేషంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్స్ శానిటేషన్ వర్కర్స్ 16870 మంది కార్మికులం మేము అందరం గత 15 ,20 సంవత్సరంల నుండి పనిచేసుకుంటూమా యొక్క కుటుంబ పోషణ చేసుకుంటున్నాము. ఇప్పుడు ఉన్న పరిస్థితులను బట్టి పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు పిల్లల స్కూల్ ఫీజులు కిరాయి ఇంటి అద్దెలు ఇలా విపరీతంగా పెరుగుతున్న ఖర్చులకు మా యొక్క జీతాలు సరిపోయే రీతిగా లేక అప్పులపాలు అయి చాలామంది ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు ఉన్నాయి కావున దయగల పెద్దలు మా యందు దయ ఉంచి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రి ల లో ఆగస్టు సెప్టెంబర్ నెలలలో నూతన శానిటేషన్ ఏజెంట్ టెండర్స్ ప్రక్రియ ఉన్నందువలన. కార్మికులను తమ పరిధిలో తీసుకొని ప్రభుత్వ ద్వారానే వేతనాలు ఇప్పించే రీతిగా చేయగలరు. కార్మికులకు కనీస వేతనం కింద 26000/-అందరి కార్మికులకు ఈ సీ ఎస్ ఐ మరియు పీయఫ్ సమాన రీతిగా కట్టే విధంగా చేయగలరు. ఈ సీ ఎస్ ఐ ద్వారా కుటుంబంలో ఎవరికైనా ప్రమాదం జరిగిన సందర్భంలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించే రీతిగా 25 లక్షల నుండి 30 లక్షల వరకు వర్తింపు చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రి నందు పాస్ చేస్తున్న కార్మికులు విధులకు వచ్చేటప్పుడు కానీ వెళ్ళేటప్పుడు కానీ ఎటువంటి అయినా ప్రమాదం జరిగితే ప్రమాద బీమా 20,25 లక్షలు వర్తించే రీతిగా చేయాలి. అనే అంశముల మీద కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఖమ్మం గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నుండి బయలుదేరిన నాయకులు మాతంగి అనిల్ కుమార్ కర్ష జగదీష్ వంగూరి నరేష్ చిన్న వెంకన్న పోట్ట పింజర ఉదయ్ కిరణ్ బోనాల ఉపేందర్ గొల్లమండల శ్రీకాంత్ చిత్రం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ యస్ పార్టీ నుండి బీజేపీ పార్టీలో చేరిక



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట నర్సంపేట నియోజకవర్గంఖానాపురం మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి విజయ్ కుమార్,కుండే రమేష్ గార్లు బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు రాధారపు అశోక్ అధ్యక్షతన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈసందర్బంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు గారు,ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్ గారు,ఉపాధ్యక్షులు కోడింయల యాకస్వామి, బీజేవైఎంజిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను ఎస్టిమోర్చా జిల్లా నాయకులు బానోత్ రమేష్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం హైదరాబాదులో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని బచ్చన్నపేట మండల మాజీ ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు ,ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పల్లా ను కలిశారు. అనంతరం వారు బచ్చన్నపేట మండలంలో వర్షాలు పడక చెరువులు ,కుంటలు ఎండిపోయాయని మండలంలో ఉన్న అన్ని చెరువులు నింపాలని ఎమ్మెల్యేను వారు కోరారు. మండలంలో నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు , మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ , మాజీఎంపీటీసీ లలిత నర్సిరెడ్డి గుర్రాల , కాళ్ల రవి మాజీ సర్పంచ్ ఎంపీటీసీ, మండల ఉపాధ్యక్షుడు ఎండి జావిద్, మండల కోఆప్షన్ మాజీ ఎండి షబ్బీర్, రామ బ్రహ్మం, ఎండి అజీమ్, మూషిని గురగాయ, సూర్య పాల్గొన్నారు

# సీ పీ ఎస్ రద్దు ఉపాధ్యాయ పెండింగ్ బిల్లుల మంజూరి ఇతర డిమాండ్ల సాధనకై పి ఆర్ టి యు పోరుబాట








ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుంటే సెప్టెంబర్ 1 న వేలాదిమంది ఉపాధ్యాయులతో హైదరాబాద్ లో మహా ధర్నా పి ఆర్ టి యుజిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావొస్తున్న ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకపోవడం శోచనీయమని తాము ప్రభుత్వంలోకి వస్తే సిపిఎస్ రద్దు ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు విడుదల పెండింగ్ డీఏలు పిఆర్సి తదితర సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారని కానీ ఇప్పటికీ అనేక సమస్యలు పరిష్కారం కాలేదని ప్రభుత్వం తాను ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే నూతన పెన్షన్ విధానం అమలులోకి వచ్చిన సెప్టెంబర్ ఒకటవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పి ఆర్ టి యు ఆధ్వర్యంలో వేలాదిమంది ఉపాధ్యాయులతో హైదరాబాదులో మహాధర్నా చేపట్టాలని నిర్ణయించినట్లు పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. మధిర హరిజనవాడ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండవ రోజు జరుగుతున్న ఉపాధ్యాయ టి సి క్లాసులో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి గారు పిఆర్టియు రాష్ట్ర నాయకత్వం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలతో చర్చించారని ఈ నెల రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చారని ప్రభుత్వం హామీని నిలబెట్టుకోకపోతే పిఆర్టియు ఉద్యమ బాట పడుతుందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కరించుకుంటే ఉపాధ్యాయులు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిఆర్టియు మధిర మండల బాధ్యులు పిల్లి నరసింహారావు ఎండీ జమీర్ ఎల్ అప్పారావు, ఎం బాబు రాజాఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# సీతారామ ప్రాజెక్టు పుంపు హౌస్ నుండి పొలాల కు దారి కల్పించాలి

ప్రజా గొంతుక జులై 29 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిములకలపల్లి:సీతారామ ప్రాజెక్టు పెన్సింగ్ తీసివేసి ఒడ్డు రామవరం,సంజీవ పల్లి,గ్రామల రైతులకు సాగు భూములకు దారి కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఒడ్డు రామవరం,సంజీవ పల్లి,గ్రామాల రైతులతో జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం కాకముందు నుంచే రైతులు సాగు చేసుకుంటున్నారని సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మించి పంప్ హౌస్ దగ్గర నుంచి రైతులు సాగు చేసుకుంటున్నారని ఇప్పుడు రైతులు పంట పొలాలకు దారి ఇవ్వాకుండా చెట్లు వేసి రైతుల పంటల సాగుకు ఆటంకం కలిగిస్తున్నారని అన్నారు. సుమారు 300 ఎకరాల రైతులు పండించిన పంటలు తెచ్చకోవాలన్న ఆటంకం కలిగిస్తున్నారని రైతులకు మరో దారి లేక 100 మంది రైతులు పంటలకు వెళ్ళల్లన్న చేతి కి వచ్చిన పంటలు తెచ్చకోవాలన్న ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుల సాగుకు దారి కి ఆటంకం కలిగించకుండా దారి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాయం అమల,హేమని,తిరపతమ్మ,నాగేశ్వరావు,రవీందర్ మరియు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంవిధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆసుపత్రిలో ఉదయం 11.30 గంటల వరకు ఆర్.ఎం.ఓ డాక్టర్ టి.వి. రాజశేఖర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.రాజశేఖర్, ఎం.ఎన్.ఓ శంశీర్ ఖాన్, ఎన్.సి.డి కాంట్రాక్ట్ ఉద్యోగి సాహితీ ప్రియ లు విధులకు హాజరు కాకపోవడాన్ని జిల్లా కలెక్టర్ గమనించారు. ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం లేదా సమయపాలన పాటించకుండా ఆసుపత్రికి లేటుగా రావడం, బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేయకపోవడం పై 3 రోజులలో వివరణ ఇవ్వాలని తెలుపుతూ కలెక్టర్ మెమో జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి విధులను వైద్య సిబ్బంది, వైద్యులు ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సూర్యాపేటలో సందడి చేసిన హీరో సూపర్ రాజా



ప్రజా గొంతుక న్యూస్, (జులై 29)సూర్యాపేట: ఇలాంటి సినిమా మీరు ఎప్పుడూ చూసి ఉండరు అనే సినిమాకు హీరోగా సూపర్ రాజా నటించే చిత్రాన్ని ప్రజలందరూ ఆదరించాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దలచెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద యువతతో కలిసి మంగళవారం సందడి చేసి మాట్లాడారు. భారతదేశంలో గతంలో తెలుగు సినిమా చరిత్రలో 1400 డైలాగులతో, ఒక సింగిల్ షాట్ సాంగ్ తో 108 నిమిషాల నిడివి ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 18 తారీకున విడుదలవుతుందని తానే హీరోగా, హీరోగా డైరెక్టర్ గా, నిర్మాతగా వ్యవహరిస్తున్నానని, తెలంగాణ రాష్ట్రం వరంగల్ వరంగల్ జిల్లా చెందిన హీరోనని, ప్రజలందరూ ఆదరించి అభిమానాన్ని చాటుకోవాలని కోరారు. ఈ సినిమాను ఎంతగానో ఆదరించాలని తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది ప్రాంతాలు తిరిగానని సూర్యాపేట జిల్లా కేంద్రం తొమ్మిదో ప్రాంతమని ఈ పట్టణ ప్రజలు, యువత ఎంతో అభిమానన్ని చాటుకున్నారని హర్షం వ్యక్తం చేశారు.



# కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీలను రైతులు వినియోగించుకోవాలి

# పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్

ప్రజా గొంతుక న్యూస్ / శాయంపేట జులై 29 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో శాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కుసుమ శరత్ ఆధ్వర్యంలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లో చేరి ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం అందించే వ్యవసాయ సబ్సిడీలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పత్తిపాక గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలో గ్రామానికి చెందిన రైతులు ఈ పథకంలో 1000 రూపాయల రుసుం చెల్లించి సభ్యులుగా చేరారని తెలిపారు ఈ పథకంలో నేరుగా సభ్యత్వం పొందడానికి రూ.1000 రుసుము ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొచ్చి ప్రతి రైతు సభ్యత్వం పొంది కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు ఘంట జయ శ్యాంసుందర్ రెడ్డి, కందగట్ల ప్రకాష్, మాజీ వైస్ ఎంపీపీ చిట్టి రెడ్డి జైపాల్ రెడ్డి, పిఎసిఎస్ సిబ్బంది శంకర్, రైతులు బండ జయపాల్ రెడ్డి, పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, చిట్టి రెడ్డి ప్రకాష్ రెడ్డి, వైద్యుల లక్ష్మారెడ్డి, చిట్టి రెడ్డి రఘుపాల్ రెడ్డి, వైద్యుల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 30 జులై 2025



## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

ప్రజా గొంతుక/మల్యాల, మల్యాల మండల వ్యాప్తంగా ఘనంగా నాగుల చవితి వేడుకలను మహిళలు వేకువజమున లేచి పుణ్య స్నానం ఆచరించి నైవేద్యం వండి, నూతన వస్త్రాలు ధరించి పాలు, పువ్వులు, కొబ్బరికాయలతో గట్ల దగ్గర పుట్టల వద్ద, ఆలయాల వద్దకు వెళ్ళి భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.



## ఘనంగా పదవి విరమణ కార్యక్రమం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మండల కేంద్రంలో లిమ్రా గార్డెన్ లో మంగళవారం పోచన్నపేట ప్రధానోపాధ్యాయులు డివిఎల్ఎన్ మూర్తి పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టారన్నారు.అత్యంత విలక్షణంగా, తన పుట్టిన ఊరిలోనే విద్యను అభ్యసించి, అదే ఊరిలో ఉపాధ్యాయుడిగా సేవ చేసి, అదే ఊరిలో పదవీ విరమణ పొందడం ఆయన జీవితంలోని అసాధ్యమైన సాధనగా చెప్పవచ్చు.అందుకే ఆయన జీవితం ఆదర్శంగా నిలుస్తుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. మూర్తి శాలువా కప్పి, సన్మానించారు. పలు హృదయస్పర్శక పాటలు, కవితలు, నాటికలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మూర్తి సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన భవిష్యత్తు జీవితం శాంతియుతంగా, ఆనందంగా ఉండాలని అందరూ ఆకాంక్షించారు. ఈయన ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. తోటి ఉపాధ్యాయులు, విధ్యాశాఖ సిబ్బంది పూలమాల వేసి శాలువా కప్పి సన్మానించారు. బచ్చన్నపేట మండలానికి చెందిన జర్నలిస్టు లు శాలువలతో సన్మానించి, పుష్పగుచ్చం అందించారు.ఈ కార్యక్రమంలో బాలమణి, పాఠశాల ఉపాధ్యాయుల ఝాన్సీ,రత్నా దేవి ,సంధ్యా రాణి, గిరీష్, స్పందన,మంజుల,ఆంజయ్య, బాలా రెడ్డి , యాదగిరి, రాజకుమార్, శశిధర్ రాజు ,శిరీష , కరుణాకర్, నాగేశ్వర్, వివేక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వభూమినికబ్జాదారులనుంచికాపాడాలని మున్సిపల్‌కమిషనర్ కువినతిపత్రంఅందజేసిన...




ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.భారతీయ జనతా పార్టీ అయిజపట్టణఅధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో,ప్రభుత్వ భూమినికాపాడాలంటూ పార్టీనాయకులతో కలిసి మున్సిపాలిటీకమిషనర్ కివినతిపత్రంఅందజేశారుఅనంతరంవారుమీడియాతోమాట్లాడుతూ, జోగులాంబగద్వాలజిల్లా,అయిజపట్టణంలోని ప్రభుత్వభూమికిసంబంధించిన్ లోపోలీస్,స్టేషన్,కు ఎదురుగాబుడగజంగాల కాలనీలో 3 ఎకరాల ప్రభుత్వభూమినిఆక్రమంగా ఒక వ్యక్తి కబ్జా చేసుకున్నాడని,వ్యవసాయంచేసుకోవడానికిగత 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఆ భూమిని ఇచ్చింది. ఆ భూమిలో సాగు చేయకపోవడంతో కొన్ని సంవత్సరాలక్రితం ప్రభుత్వం ఆవ్యక్తిపేరున ఉన్నభూమినిరద్దుచేసింది.అయితే కబ్జాదారుడు కోర్టుకు వెళ్లినాకుఇచ్చిన ప్రభుత్వభూమినిఅన్యాయంగా లాక్కున్నారనీ తిరిగి ఇప్పించండి అని కోర్టును ఆశ్రయించాడు. తదనంతరంఇదేమిటో పరిశీలించండనిమాత్రమేకోర్టుకలెక్టర్,కార్యాలయానికి లేఖ పంపింద నీ వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.ఏమిజరగకముందే కబ్జాదారుడుఆ3ఎకరాల భూమిలో బోర్డు పెట్టి, ఇది నాకు కోర్టు ఇచ్చింది ఎవరైనా ఈ స్థలంలోకి వస్తేచర్యలుతీసుకుంటామని హెచ్చరిక బోర్డులు జారీ చేశారు.ఇదిఇలాఉండగారెవెన్యూ అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. అయితే ఆ వ్యక్తికి మూడు ఎకరాల భూమిని తిరిగి ఇచ్చారా లేదాఅన్నవిషయంతెలియదు.ఒకవేళ ఇచ్చి ఉంటే ఆ భూమినిసాగుచేసుకోవాలి కానీ కబ్జాదారుడు ఆ పొలంలో మట్టిని తోలి, ఎత్తుగాచేశాడు.దానివలన బుడగ జంగాల కాలనీ భారీ వర్షాలకు మునిగిపోయే అవకాశం ఉన్నది. కబ్జాదారుడు ఆ భూమిని రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా చేసివిక్రయించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అందుకనే ఆ మట్టిని తోలాడని, అధికారులు ఆ బోర్డుని మరియుమట్టినితొలగించవలసిందిగా బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.ఒకవేళఆభూమినిప్రభుత్వంసదరువ్యక్తికికేటాయించినట్లయితే,మిగతా వారికిమరియుపత్రిక విలేకరులకు కూడా భూమినికేటాయించాల ని బిజెపి నాయకులు తమ వినతి పత్రంలో పేర్కొన్నారుతమరుస్పందించకుంటే, ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమాలుపెద్దఎత్తున చేపడతామని,మీకు తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్, బి.నాగరాజు, రాజశేఖర్,రాజుతదితరులు పాల్గొన్నారు.

## పానాది భూమి ఇవ్వాలని దాడి ..



ప్రజా గొంతుక బచ్చన్నపేట, జులై 29 : వ్యవసాయ భావి వద్ద పట్టాభూమి నుండి పానాది ఇవ్వాలని కక్షతో నలుగురు వ్యక్తులు ఇంటిలోకి వెళ్లి దాడి చేసిన సంఘటన మండలంలోని ఇటికాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.. పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం.. ఇటకాలపల్లి గ్రామానికి చెందిన రైతుఆత్కూరి లింగయ్య కు చెందిన 34 గుంటల పట్టాభూమి నుండి పానాదికీ భూమి ఇవ్వాలని, గత కొంతకాలంగా కొందరు వ్యక్తులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. అప్పుడప్పుడు వ్యక్తిగత గొడవలు చేస్తూ బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం పానాది భూమి అడిగితే ఎందుకు ఇవ్వడం లేదని ఇంటిలోకి వచ్చి నానా దుర్భాషలాడుతూ దాడి చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు ఆత్కూరి లింగయ్య వెల్లడించారు.

## జూలై 30, 31 తేదీలలో కేజీబీవీ లో ఇంటర్మీడియట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జూలై 30, 31 తేదీలలో కేజీబీవీ లో ఇంటర్మీడియట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న 8 కస్తుర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ వివిధ కోర్సులకు, అంతర్గాం లో 10 బై.పి.సీ, జూలపల్లి లో 15 బై.పి.సి, మంథని ముత్తారం లో 16 సీఈసీ, 19 ఎం.పి.హెచ్.డబ్ల్యూ , ఓదెల లో 18 ఎం.పి.సి , 27 బై.పి.సి, పాలకుర్తిలో 19 ఎం.ఎల్.టి, 19 బై.పి.సి , రామగిరి లో 10 ఎం.పి.సి, కంప్యూటర్ సైన్స్ 25, శ్రీరాంపూర్ లో 20 సి.ఈ.సి, 2 ఎం.పి.హెచ్.డబ్ల్యూ, సుల్తానాబాద్ లో 21 ఎం.పి.హెచ్.డబ్ల్యూ సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు నేరుగా జూలై 30, 31న స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




## చౌడాపూర్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం

ప్రజాగొంతుక,చౌడాపూర్:చౌడాపూర్ రైతు వేదికలో మంగళవారం రోజున రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులకు వాతావరణ ఆధారిత పంటలకు సూచనలను శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివరించడం జరిగింది.అనంతరం రైతు విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో నానో యూరియా నానో డిఏపి గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చౌడాపూర్ వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్ మాట్లాడుతూ మొక్కజొన్న,జొన్న లాంటి పంటల్లో అర లీటర్ నానో యూరియా పంటపై పిచికారి చేస్తే ఒక బస్తా యూరియా కి సమానంగా నత్రజని లభిస్తుంది.రైతు సోదరులు రసాయన ఎరువుల అధిక వాడకాన్ని తగ్గించి నానో రూపంలో డిఎ యూరియా అధికంగా వాడితే నేల నిస్సారవంతం అవుతుంది,పోషకాల సమతుల్యత దెబ్బతింటుంది అలాగే సూక్ష్మ పోషకాల లోపాలు అధికమవుతాయి.భూగర్భ జలాలు నైట్రేట్ నత్రజనీర్లతో కలుషితమవుతాయి అని అన్నారు.కన్మాన్ కల్వ వ్యవసాయ విస్తరణ అధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ మన ప్రాంత భూములలో ఎక్కువగా భూ సారం ఉంది కావున దానిని కరిగించే పి ఎస్ బి (ఫోజఫోరస్ సొల్యూబిలిజింగ్ బాక్టీరియా ) 500ఎం ఎల్ ద్రావణాన్ని మాగిన పశు వుల ఎరువులో వేసి ఎకరా పొలంలో నాటు వేసిన నెల రోజుల్లో చల్లడం వల్ల పంట తీసుకునే రూపంలో అందుతుంది అని తెలియజేశారు.మరికల్ వ్యవసాయ విస్తరణ అధికారి భావన మాట్లాడుతూ రైతులు నాటు వేసే విధానానికి బదులు నేరుగా వరి వేదచల్లే విధానం వాడటం వల్ల కూలీల ఖర్చుతో పాటు 15 రోజుల ముందు పంట కోతకు వస్తుంది.రైతులు డిఏపీ,యూరియాను తగిన మోతాదులో వాడుకోనీ అధిక దిగబడులు తీయాలని చెప్పారు.ద్రవ రూపంలో ఉన్న నానో ఏరియా డీఏపీ పిచికారి చేసుకోవడం వలన అధిక ఖర్చులు తగ్గించుకొని లాభాలు పొందవచ్చు అని చెప్పారు.గ్రోమోర్ అధికారి పృథ్వి మాట్లాడుతూ నానో డిఎపి ఒక లీటర్ నాటు వేసిన 20 - 45 రోజుల్లో పంటపై పిచికారి చేయడం వల్ల పంటకు కావలసిన భాస్వరం అందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌడపూర్ వ్యవసాయ డీలర్ లు,రైతులు,పాల్గొన్నారు.



## కాల్వపల్లి గ్రామ మాల మహానాడు అధ్యక్షుడు గా గోగు నగేష్..

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు మండలం లోని కాల్వపల్లి గ్రామంలో మాల మహానాడు గ్రామ కమిటీ అధ్యక్షులు గా గోగు నగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మంగళవారం గ్రామం లో కమిటీ వేశారు ఉపాధ్యక్షలు గా గోగు ఆంజనేయులు ప్రధానకార్యదర్శి గా గోగు నరేష్ సలహాదారులు గా గోగు యల్లయ్య పెద్ద యాదయ్య శ్రీరాములు చిన్న యాదయ్య దశరత బండి వెంకన్న హరీష్ లను ఎన్నుకున్నారు




## దివ్యాంగులకు ఇస్తామన్న నెలవారి పెన్షన్ రూ.6000 రూపాయలు వెంటనే అమలు చేయాలినీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇస్తామన్న నెలవారి పెన్షన్ రూ.6000 రూపాయలు వెంటనే అమలు చేయాలినీ , ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని యువతరం పార్టీ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు.

ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో యువతరం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యువతరం పార్టీ జిల్లా అధ్యక్షులు అజ్మీర నరేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు దివ్యాంగులకు నెలవారి పెన్షన్ 6 వేలకు పెంచుతామని,2016 వికలాంగుల చట్టం తెలంగాణ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, ప్రభుత్వ శాఖలో రిజర్వేషన్ పాలసీని పటిష్టంగా అమలు పరచడంతో పాటు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని, దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని మోసపూరితమైన అబద్ధపు మాటలు యు వారన్నారు.అన్ని సామాజిక వర్గ ప్రజలకు యువతరం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో యువతరం పార్టీ ఆంధ్ర రాష్ట్ర నాయకులు గూగులోత్ బాబు,మండల అధ్యక్షులు బలగం సురేష్,రమేష్ కిరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం గడువు లోగా రామగుండం నియోజకవర్గం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగర కార్పొరేషన్ పరిధిలో పెండింగ్ సంప్ నిర్మాణ పనులు పూర్తి చేసి శు క్రవారం నాటికి త్రాగునీటి సరఫరా చేయాలని కలెక్టర్ మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులను ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో జరిగే రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి పనుల నేపథ్యంలో అవసరమైన త్రాగు నీటి పైప్ లైన్ షిఫ్టింగ్ పనులు వీలైన ప్రాంతంలో ప్రారంభించాలని అన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి పురోగతిలో ఉన్న పనులు పూర్తి చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా పనులను ఒకసారి పరిశీలించాలని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎంపిక చేసిన స్థలాలలో పనులు ప్రారంభం కావాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ %డ% బి ఈఈ భావ్ సింగ్, ఈ ఈ ఇంట్రా శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.